


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 260 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 27 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 260 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 27 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...



### ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు



- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి

**పెన్ పవర్ డెస్క్:** భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు

వివరాలు 2లో..

## దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

- 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు
- దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి
- సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం
- రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన



**పెన్ పవర్ డెస్క్:** సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి అమలుచేస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని, దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు భారతదేశ సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరింత మంది తయారీదారులను ఆకర్షించడం ద్వారా, భారతదేశ హరిత ఇంధన పరివర్తన ప్రక్రియలో మన రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయం లో, ఈ పరిశ్రమల ద్వారా మన రాష్ట్ర ప్రజలకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎక్కడకు రమ్మన్నా వస్తా

### కూటమి ప్రభుత్వానికి రోజా సవాల్

- పథకాలన్నీ ఆపేసి అప్పులు, అరాచకాలు చేస్తున్నారని రోజా మండిపాటు
- ఎన్నికల హామీలు గాలికొదిలేశారని ఫైర్
- హామీలను నెరవేరుస్తామని మహానాడులో తీర్మానం చేయగలరా అని ప్రశ్న

వివరాలు 2లో..



## వైఎస్సార్ జిల్లా పేరు మారింది.. జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- వైఎస్సార్ జిల్లాకు మళ్లీ పాత పేరు
- 'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్పు
- ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మార్పు




**పెన్ పవర్ డెస్క్:** వైఎస్సార్ జిల్లా పేరును 'వైఎస్సార్ కడప జిల్లా'గా పునరుద్ధరిస్తూ ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పునకు సంబంధించి ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తాజాగా జీవో విడుదలైంది. వివరాల్లోకి వెళితే, దివంగత ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

- అక్రమ మైనింగ్ కేసులో కాకాణికి రిమాండ్
- రిమాండ్ విధించిన వెంకటగిరి కోర్టు
- కాకాణిని నిన్న అదుపులోకి తీసుకున్న పోలీసులు



**పెన్ పవర్ డెస్క్:** క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆరోపణల కేసులో అరెస్టయిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. నెల్లూరు జిల్లా పరిధిలోని

వివరాలు 2లో..

## ఉగ్ర స్థావరాలపై దాడుల తర్వాతే పాక్‌కు సమాచారం ఇచ్చాం

- ఆపరేషన్ సిందూర్‌పై పాక్‌కు ముందే సమాచారం ఇచ్చారనే ఆరోపణలపై స్పందించిన జైశంకర్
- దాడులు ముగిసి, పీఐబీ ప్రకటన వచ్చాకే పాక్ డీజీఎంవోకు తెలిపామన్న మంత్రి
- పార్లమెంటరీ కమిటీ సమావేశంలో విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించడమేనని వ్యాఖ్య
- దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలని ఎంపీలకు పిలుపు

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:** ఉగ్రవాద స్థావరాలపై భారత్ జరిపిన దాడుల గురించి పాకిస్థాన్‌కు ముందుగా తెలియజేయలేదని, ఆపరేషన్ విజయవంతంగా ముగిసిన తర్వాతే వారికి సమాచారం అందించామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు విదేశాంగ శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా కమిటీ సమావేశంలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. దాడులు పూర్తయిన తర్వాత, పీఐబీ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేశాకే పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్

## నీ స్థాయి ఏంటి.. నువ్వు ఏంటి..

### పేర్ని నానిపై కందుల దుర్గేష్ ఫైర్

- వంశీ చనిపోతే కూటమి ప్రభుత్వం కూలిపోతుందన్న పేర్ని నానిపై కందుల దుర్గేశ్ ఫైర్
- మనుషుల మరణాలతో రాజకీయ ప్రయోజనాలు ఆశించడం దారుణమన్న దుర్గేశ్
- పేర్ని నాని మాటలు అవివేకంగా ఉన్నాయని విమర్శ
- పవన్ సినిమా విడుదల సమయానికే కొందరు వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత వల్లభనేని వంశీ మరణిస్తే కూటమి ప్రభుత్వం కూలిపోతుందంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పర్యాటక, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజమండ్రిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సొంత పార్టీ సభ్యులు మరణించినా పర్వాలేదన్న ధోరణిలో వైసీపీ రాజకీయాలు చేయడం దారుణమని మండిపడ్డారు. మాజీ మంత్రి

వివరాలు 2లో..

## భారత్ కే వెళతారా.. వెళ్లండి.. కానీ!

### ఆపిల్ కు ట్రంప్ మరోసారి వార్నింగ్

- భారత్‌లో ఐఫోన్ల తయారీపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి
- విదేశాల్లో తయారుచేసి అమెరికాలో అమ్మితే 25% సుంకం తప్పదని ఆపిల్‌కు హెచ్చరిక
- ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో ఈ విషయం చర్చించినట్లు ట్రంప్ వెల్లడి
- అమెరికన్ల ఉద్యోగాలకే తొలి ప్రాధాన్యమన్న అధ్యక్షుడు



**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్నాలజీ దిగ్గజం ఆపిల్‌పై మరోసారి తనదైన శైలిలో ఒత్తిడి పెంచారు. ఐఫోన్లను భారత్‌లో కాకుండా అమెరికాలోనే తయారు చేయాలని, లేనిపక్షంలో దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

వివరాలు 2లో..

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది... భారత్ ఊరుకుంటుందా? ఈ మోదీ ఊరుకుంటాడా?

- దేశ విభజన నాటి నుంచి భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యమన్న ప్రధాని
- పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ
- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

**పెన్ పవర్ డెస్క్:** దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వ మేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోం దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.



వివరాలు 2లో..

## కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవు

- జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అంటూ ప్రచారం
- పవన్ కల్యాణ్ సినిమాను అడ్డుకోవడానికే అంటూ ప్రచారం
- భగ్గుమన్న పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్
- ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన దిల్ రాజు

**పెన్ పవర్ డెస్క్:** జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారంటూ ఇటీవల వార్తలు రావడం, దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, ఏపీ సినిమాటోగ్రఫీ



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# డేంజర్ బెల్స్

కరోనా వైరస్ కేసులు దేశ వ్యాప్తంగా పెరుగుతున్నాయి. గత ఇరవై నాలుగు గంటల్లో ఇరవై మూడు కేసులు నమోదయినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండటంతో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వేగంగా వ్యాప్తి చెందే వేరియంట్ కావడంతో తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరింది. తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా టెన్షన్ పట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ లో తాజాగా మరో రెండు కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఆంధ్రప్రదేశ్ లో నాలుగు కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. విశాఖ, కడప జిల్లాల్లో కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో ఒక కేసు నమోదయింది.

**ఎప్పటి నుంచో ఉందని...**

అయితే 2023 నుంచి ఈ రకం వేరియంట్ జనంలో ఉందని వైద్యులు చెబుతున్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే సరైన చర్యలు తీసుకుంటే కరోనా వైరస్ వ్యాప్తిని తగ్గించవచ్చని చెబుతున్నారు. మాస్క్ లు ధరించడంతో పాటు శానిటైజర్ తో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు భౌతిక దూరం కూడా పాటించాలని నిబంధనలను కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. రద్దీ ప్రదేశాల్లో ఖచ్చితంగా మాస్క్ లను ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. భారత్ లోని ఇరవై రాష్ట్రాల్లో కేంద్ర పాలిత ప్రాంతాల్లో కరోనా వైరస్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది.

**ప్రమాదకరమైనది కాదని...**

ఎక్కువగా జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లునొప్పులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడంతో పాటు క్వారంటైన్ లో ఉంటూ చికిత్స పొందేలా ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. మరొకవైపు ఇప్పటి వరకూ భారత్ లో కరోనా వైరస్ తో మరణం నమోదు కాలేదని భారత వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నమ్మవద్దని తెలిపింది. ఇది ప్రమాదకరమైన వేరియంట్ కాదని, దీనికి ఇంట్లో ఉండి చికిత్స చేసుకోవచ్చని సూచించింది. అయితే ప్రజలు మాత్రం గుమికూడకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, స్వీయ నియంత్రణ పాటిస్తే కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. మొత్తం మీద కరోనా వైరస్ డేంజర్ బెల్స్ మాత్రం మోగిస్తూనే ఉన్నాయి.

# ఉగ్ర స్థావరాలపై దాడుల తర్వాతే పాక్‌కు సమాచారం ఇచ్చాం

- మొదటి పేజీ తరువాయి

మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు ఈ విషయం తెలియజేశామని ఆయన సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "ఉగ్రవాద స్థావరాలపై దాడులు ముగిసిన అనంతరం పాకిస్థాన్ డీజీఎంవోకు సమాచారం అందించడం జరిగింది. అప్పటికే పీఐబీ నుంచి తొలి ప్రకటన కూడా జారీ అయింది" అని తెలిపారు. విదేశీ పర్యటనలకు వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందాలు దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాల విషయంలో అందరూ ఏకతాటిపై నిలవాలని ఆయన కోరారు. ఉగ్రవాద స్థావరాలపై దాడులకు ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని జైశంకర్ వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనం పేర్కొంది. దాడుల విషయం ఇస్లామాబాద్‌కు ముందుగానే చెప్పాల్సిన అవసరం ఏముందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చుతూ, ప్రభుత్వం సరైన సమయంలోనే పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని ఆయన స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, దాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానిక గిరిజనులను బెదిరించారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు పేర్కొన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ను జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న అదుపులోకి

తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఈ ఉదయం ఆయన్ను నెల్లూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ వెంకటగిరి కోర్టుకు తరలించారు. మొత్తం తొమ్మిది పోలీసు వాహనాల కాన్వాయ్‌తో, ప్రత్యేక పోలీసు బలగాల పహారాలో ఆయనను వెంకటగిరికి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణికి జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

# దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కోవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

# కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవు

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం తెలిసిందే. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నిన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మీడియా ముందుకు వచ్చి తన స్పందన తెలియజేశారు. నేడు, మరో ప్రముఖ నిర్మాత దిల్ రాజు మీడియా సమావేశం నిర్వహించి ఈ వ్యవహారంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అనేది దుష్ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవని అన్నారు. ఎగ్జిబిటర్లకు సంబంధించిన వ్యవహారం పక్కదారి పట్టి, పవన్ కల్యాణ్ సినిమాను టార్గెట్ చేస్తున్నారు అనే కోణంలో తప్పుడు ప్రచారం జరిగిందని దిల్ రాజు వివరించారు. ఇందులో తన పేరు ప్రత్యక్షంగా ఎక్కడా వినిపించకపోయినా, పరోక్షంగా తన గురించి చర్చించుకుంటున్నారని అందరూ అనుకుంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సినిమా ఆపాలన్న ఆలోచన ఎవరికీ రాదని, సినిమా థియేటర్లు మూసివేయడం అనేది జరగని పని అని స్పష్టం చేశారు. నా 30 ఏళ్ల సర్వీసులో థియేటర్లు మూసివేయడం అనేది ఇప్పటిదాకా చూడలేదు అని అన్నారు. కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడానికి షూటింగులు ఆపుకున్నామే కానీ, ఇలా థియేటర్ల మూసివేత వరకు ఎప్పుడూ వెళ్లలేదని తెలిపారు. ఈ ఎపిసోడ్ అంతా పవన్ సినిమాను అడ్డుకోవడం కోసమే అన్నట్టుగా మారిపోయిందని, ఇదే కోణంలో ప్రభుత్వాలకు కూడా సమాచారం వెళ్లిందని, ఇందులో ఎవరి ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయో కానీ, వారు భక్తితోనే, భయంతోనే తప్పుడు సమాచారం చేరవేశారని దిల్ రాజు ఆరోపించారు. ఇదే అంశంలో ఏపీ మంత్రి దుర్గేశ్ గారు తనతో మాట్లాడారని, థియేటర్లు మూసివేయరని ఆయనకు అప్పుడే చెప్పానని వెల్లడించారు. ఇటీవల సినీ పరిశ్రమకు సంబంధించిన జాయింట్ మీటింగ్ లోనే థియేటర్ల అంశంపై స్పష్టత వచ్చిందని, ఈలోపే కొందరు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం అందించడం వల్ల ఇది వివాదం రూపుదాల్చిందని దిల్ రాజు పేర్కొన్నారు. మే 30న భైరవం, జూన్ 5న కమల్ హాసన్ గారి సినిమా, జూన్ 12 పవన్ కల్యాణ్ గారి సినిమా, జూన్ 20 కుబేర సినిమాలు ఉన్నాయి... జులై, ఆగస్టులో కూడా కొత్త చిత్రాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా థియేటర్లు మూసివేసుకుంటారా? అని ప్రశ్నించారు. అలా చేస్తే ఎగ్జిబిటర్లకే కదా నష్టం అని అన్నారు. సినిమా ప్రదర్శనలకు సంబంధించి పర్సంటేజి విధానం కావాలని ఎగ్జిబిటర్లు ఫిలిం చాంబర్ కు లేఖ ఇచ్చారని, అయితే, ఏం మాట్లాడితే ఏం జరుగుతుందో అని మా వాళ్లు భయపడ్డారని దిల్ రాజు వెల్లడించారు. పర్సంటేజి విధానం ఉంటే బాగుంటుందని కొందరు చెప్పారని, అదే సమయంలో పర్సంటేజికి సంబంధించి ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. కొందరు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తూర్పు గోదావరి జిల్లాలో సమావేశమయ్యారని తెలిపారు. గత ఆరు నెలలుగా వారికి వస్తున్న రెవెన్యూ గురించి అడిగామని అన్నారు. ఎగ్జిబిటర్లకు ఏం కావాలో అడగడంలో తప్పులేదని తెలిపారు.

# వైఎస్సార్ జిల్లా పేరు మారింది.. జీవో జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణానంతరం కడప జిల్లాకు ఆయన జ్ఞాపకార్థం 'వైఎస్సార్ కడప జిల్లా'గా నామకరణం చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 'కడప' పదాన్ని తొలగించి కేవలం 'వైఎస్సార్ జిల్లా'గా వ్యవహరించడం మొదలుపెట్టింది. ఈ చర్యపై అప్పట్లో ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలతో పాటు పలు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జిల్లా చారిత్రక గుర్తింపును తొలగించారనే విమర్శలు వెల్లువెత్తాయి.

గతంలో, చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో జిల్లాలో పర్యటించిన సందర్భంలో, తాము అధికారంలోకి వస్తే జిల్లా పేరును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ కూడా ఈ అంశంపై ముఖ్యమంత్రికి లేఖ రాశారు. పేర్ల మార్పుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని, 'కడప' అనే పదాన్ని తొలగించి కేవలం వైఎస్సార్ జిల్లాగా మార్చడాన్ని ఆయన తప్పుబట్టారు.

ప్రజల నుంచి కూడా ఈ విషయమై పలు విజ్ఞప్తులు అందడంతో, రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి 'వైఎస్సార్ కడప జిల్లా'గా మార్చాలనే స్పష్టమైన అభిప్రాయానికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం అనంతరం తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# ఎక్కడకు రమ్మన్నా వస్తా

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు చేసే పథకాలను నిలిపివేశారని, రాష్ట్రంలో అప్పులు, అక్రమాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని నెరవేర్చకుండా చేతులెత్తేశారని ప్రభుత్వంపై ఆమె మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే మహానాడును ఉద్దేశించి కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని మహానాడులో ఒక తీర్మానం చేయగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలలో కనీసం ఒక్కటైనా నెరవేర్చినట్లు ప్రజలతో చెప్పించగలరా? అని ప్రశ్నించారు. ఈ

విషయంపై చర్చించేందుకు మంగళగిరి, కుప్పం, పిఠాపురం, హిందూపురం.. ఇలా ఎక్కడికి రమ్మన్నా తాను వస్తానని రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని నిలదీశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చింది అక్రమాలు, అప్పులు, అరాచకాలు చేయడానికేనని మాజీ మంత్రి రోజా తీవ్రంగా విరుచుకుపడ్డారు.

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది...

## భారత్ ఊరుకుంటుందా? ఈ మోదీ ఊరుకుంటాడా?

- మొదటి పేజీ తరువాయి

గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు."విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.

పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ

ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.

పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# నీ స్థాయి ఏంటి.. నువ్వు ఏంటి..

- మొదటి పేజీ తరువాయి

పేర్ని నాని మాటలు చాలా అవివేకంగా ఉన్నాయని, మనుషులు చనిపోవాలని కోరుకుంటున్నారా? అని మంత్రి దుర్గేశ్ ప్రశ్నించారు. ఒక వ్యక్తి మరణం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని చూడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే కుదరదని, ఎక్కడైనా తప్పు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అంతేగానీ వ్యక్తులు చనిపోవాలని తాము కోరుకోవడం లేదని స్పష్టం చేశారు.సినిమా థియేటర్ల బంద్‌ను కొందరు సినీ ప్రముఖులు తప్పుగా చిత్రీకరిస్తున్నారన్న ఆరోపణలపైనా కందుల దుర్గేశ్ స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమా విడుదలయ్యే సమయానికే కొందరు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవానికి సినిమా హాళ్లు బంద్ పాటించడం లేదని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త సినిమాలు విడుదలైనప్పుడు టిక్కెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తామని హామీ ఇచ్చారు. అయితే, 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం' అని కొందరు సినీ పరిశ్రమ వ్యక్తులు చెప్పడాన్ని అహంకారపూరిత వైఖరిగా పరిగణిస్తామని అన్నారు. పవన్ సినిమా విడుదల కాకముందే, మానవత్వం లేకుండా ఆ సినిమా గురించి మాట్లాడటం పేర్ని నాని దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమని విమర్శించారు.

# భారత్ కే వెళతారా.. వెళ్లండి.. కానీ!

- మొదటి పేజీ తరువాయి

భారత్ సుంకాలు లేని ఒప్పందాలను ప్రతిపాదించినప్పటికీ, దేశీయంగానే ఉత్పత్తి జరగాలన్నది తన కోరిక అని ట్రంప్ తేల్చిచెప్పారు. అణుశక్తిపై కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసే కార్యక్రమం కోసం వైట్ హౌస్ ఓవల్ ఆఫీస్‌లో ఉన్న సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో జరిగిన సంభాషణను ప్రస్తావిస్తూ, "టిమ్ ఇలా చేయరని నేను భావించాను. భారత్‌లో ప్లాంట్లు నిర్మించబోతున్నట్లు ఆయన చెప్పారు. 'సరే, భారత్ కు వెళతారా.. వెళ్లండి... కానీ సుంకాలు లేకుండా ఇక్కడ (అమెరికాలో) అమ్మలేరు' అని నేను చెప్పాను" అని ట్రంప్ తెలిపారు. ఐఫోన్ల గురించి తాము మాట్లాడుతున్నామని, వాటిని అమెరికాలో అమ్మాలంటే, అవి అమెరికాలోనే తయారుకావాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన నొక్కి చెప్పారు.మొదట ఆపిల్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించిన ట్రంప్, ఆ తర్వాత ఈ సుంకం బెదిరింపును శాంసంగ్, హువావే వంటి అన్ని స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలకు వర్తింపజేస్తూ, "ఆ ఉత్పత్తిని తయారుచేసే ఎవరికైనా ఇది వర్తిస్తుంది, లేకపోతే అది న్యాయంగా ఉండదు" అని అన్నారు. ఈ సుంకాలు 2025 జూన్ నెలాఖరు నాటికి అమల్లోకి వస్తాయని తెలుస్తోంది.అదే రోజు అంతకుముందు ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో కూడా ట్రంప్ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. "అమెరికాలో విక్రయించే వారి ఐఫోన్లు భారత్‌లోనో, మరే ఇతర దేశంలోనో కాకుండా అమెరికాలోనే తయారవ్వాలని నేను ఆశిస్తున్నాను. అలా జరగని పక్షంలో, ఆపిల్ కనీసం 25 శాతం సుంకాన్ని అమెరికాకు చెల్లించాలి. అమెరికన్ల ఉద్యోగాలకే మొదటి ప్రాధాన్యం!" అని ఆయన రాశారు.

# గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట

## జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు

## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 26 :** జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు,22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన దర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్-2025 పథకం పక్కాగా అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్నకార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. గిరిజనులకు ఆధార్, ఆయుష్మాన్ భారత్, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలు తప్పనిసరిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అటవీ హక్కులు, వన్ ధన్, హౌసింగ్, రహదారులు తదితర పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పథకాల పంపిణీలో అంతరాలు ఉన్న పివిటిజి నివాసాలు, గిరిజన గ్రామాలను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయి అవగాహనలో సంతృప్త శిభిరాలు నిర్వహించాలని, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం మరియు రెవెన్యూ వంటి విభాగాల ద్వారా గిరిజనులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించి అర్హులందరూ వాటి లబ్ధిని పొందే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఆధార్, ఈ కేవైసీ మరియు డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామ, మండలాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసి రియల్ టైంలో లబ్ది పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత,ఎస్డిసి ఎంవిఎస్ లోకేశ్వర రావు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్బీఎస్ నంద్, ఎ రమేష్ కుమార్ రావు,కె. అప్పారావు, ఐసిడిఎస్, డ్వామా పిడిలు ఎన్ సూర్య లక్ష్మి, డివి విద్యాసాగర్, జిల్లా విధ్యాశాఖాదికారి పి. బ్రహ్మాజీ రావు, సిపిఒ ఎస్ఎస్ఆర్ కే పట్నాయిక్, డిపిఓ లవ రాజు, జిఎస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి పిఎస్ కుమార్, వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు డాక్టర్.ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# కౌలు రైతులకు రుణాలు అందించాలి...




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 26 :** కౌలు రైతులకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. జిల్లాలో 11 వేల మందికి సిసిఆర్ కార్డులు జారీ చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. గత ఏడాది 9,500 వరకు కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. కౌలు రైతులను గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు నిర్ధారించాలని ఆయన ఆదేశించారు. సిసిఆర్ కార్డులు జారీ అనంతరం రుణాలు అందించాలని అయన పేర్కొన్నారు. నిబంధనలు పాటిస్తూ వాస్తవ లబ్ధిదారులకు రుణాలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అవసరమైతే జాయింట్ లయబుల్ గ్రూప్ లు (జె ఎల్ జి) ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రేషన్ కార్డులు జారీకి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందేనని, 21 రోజుల్లో సంబంధిత విచారణ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సీతంపేట, మక్కువ తదితర మండలాల్లో ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని, తక్షణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**: అన్నదాత సుఖీభవకు ఆధార్ అనుసంధానం కావాలి..**

జూన్ 1వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న అన్నదాత సుఖీభవకు రైతుల ఆధార్ అనుసంధానం కావాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్ లో ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ అనుసంధానం కావాలని అన్నారు. రైతు న్యాయ పరంగా వాస్తవ లబ్ధిదారుగా ఉండాలని ఆయన ఆదేశించారు. వాస్తవంగా పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉండి వెబ్ ల్యాండ్ లో వివరాలు నమోదు కాకపోవడం, లేదా వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి అంశాలు ఉండే అవకాశాలు ఉంటాయని వాటిని తక్షణం పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**: విఆర్ ఓలు ప్రధాన కేంద్రాల్లో ఉండాలి..**

జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు ప్రధాన కేంద్రాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు తక్షణం అప్రమత్తం చేయాలని, సమాచారంను జిల్లా కేంద్రానికి వెంటనే అందించాలని అయన స్పష్టం చేశారు. ప్రధాన కేంద్రాల్లో ఉంటూ రేషన్ కార్డులు జారీ, సిసిఆర్ సి జారీ, ఆధార్ అనుసంధానం వంటి అంశాలను పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత తగితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే 5,88,107 పాలసీ లు జారీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించున్న ఎల్ఐసీ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :**ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన %వా×జ% (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించింది. జనవరి 20 న కేవలం 24 గంటల్లోనే 5,88,107 పాలసీ లు జారీ చేసి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అయితే కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో సిద్దార్థ మొహంతి 'మ్యాడ్ మిలియన్ డే అనే పేరుతో ఒక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో ప్రతి ఏజెంట్ ఒక పాలసీ చేయాలని సూచించారు. దీంతో ఎల్ఐసిలో ఉన్న 4,52,839 మంది ఈ లక్ష్యాన్ని సాధించారు.

# ఊరు లో సెల్ టవర్ ఉన్న సిగ్నల్ లేదు

**బెన్నవరం పంచాయతీ ప్రజలు ఆవేదన.**

**రీఛార్జ్‌ల మోతతో నడ్డి విరుస్తున్న టెలికాం సంస్థలు.**

**చింతపల్లి పెన్ పవర్ మే 26:-**చింతపల్లి మండలంబెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మాలు గ్రామంలో ఉన్న జియో సెల్ టవర్ ప్రజల అలసత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేట్ రంగ సంస్థలు రీఛార్జీల మోతతో ప్రజల నడ్డి విరుస్తున్నాయని బెన్నవరం గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డుకు పోన్ నంబర్ లింకు, బ్యాంకు ఖాతాకు పోన్ నంబర్ లింకు వంటి పలు నిబంధనలు ఉండటం వలన అవసరమున్నా, లేకున్నా, సెల్ సిగ్నల్ ఉన్నా,లేకున్నా ప్రతీ కుటుంబానికి సెల్ ఫోన్ తప్పనిసరి అయింది. ఈ నిబంధనల వలన నేడు పేద, మధ్యతరగతి అనే బేధం లేకుండా అందరూ తమ స్థాయికి తగిన సెల్ ఫోన్లు కొనుక్కొని నెలనెలా రీఛార్జ్ చేసుకొంటున్నారని అన్నారు. ప్రజల అలసత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేట్ రంగ సంస్థలు రీఛార్జీల పేరుతో ప్రజల నడ్డి విరచడమే గాక ప్రతిఫలానికి తగిన సేవలు అందించడంలో విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోతురాజుగుమ్మలు గ్రామంలో జియో టవర్ నిర్మించడంతో తమ గ్రామ ప్రజలంతా ఎంతో సంతోషించి జియో సిమ్ లు కొనుక్కొన్నారని, కానీ పోతురాజుగుమ్మలు గ్రామం నుండి వచ్చే సెల్ సంకేతాలు తమకు అందడం లేదని వారన్నారు. అంతే గాక తమ గ్రామానికి బిఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్ జియో వంటి ఏ రకమైన సెల్ సంకేతాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ ప్రైవేటు రంగాల ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో సెల్ సంకేతాలు అందేలా చొరవ తీసుకోవాలని, కాని పక్షంలో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వంటి పలు రకాల ప్రభుత్వ సేవలకు పోన్ నంబర్ లింకు నిబంధనైనా తొలగించే విధంగా చొరవ తీసుకోవాలని వారన్నారు. పోన్ నంబర్ లింకు నిబంధన లేకపోతే కొంతమందికైనా రీఛార్జీల మోత నుండి ఉపసమనం లభిస్తుందని వారన్నారు.




# ప్రభుత్వ భూములను కాపాడండి మహాప్రబో

**ప్రభుత్వ ఆస్తులను కాపాడండి అంటున్న ప్రజలు, ప్రజా సమస్యల ప్రజా వేదిక కు పలువురు ఫిర్యాదు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం 25:** ప్రభుత్వ ఆస్తులు కాపాడండి జీవీఎంసీ ఆస్తులకు రక్షణ కల్పించండి అంటూ ప్రభుత్వాలు అడగడం లేదు ఈ మధ్య విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి ప్రజా సమస్యల ప్రజావేదిక లో గత కొద్ది నెలలుగా వస్తున్న ఫిర్యాదులలో సగం ప్రభుత్వ ఆస్తులను కాపాడండి ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించండి అంటూ ప్రజలు వేడుకుంటున్నారు. అధికారులు మాత్రం వారి పని వారి చేసుకుంటున్నారు ఇంతకి లోపం ఎక్కడ ఉన్నది అధికారులకే తెలియాలి. విశాఖ గోపాలపట్నం మండలం బుచ్చి రాజుపాలెం సర్వే నెంబరు 2/1బిలో అనధికారి నిర్మాణం. ప్రొహిబిటెడ్ ల్యాండ్ రికార్డ్లో పొందుపరిచిన సర్వే నెంబర్లో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్లానింగ్ అనుమతులు మంజూరు చేయడం జరిగిందని. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా చేయడం వలన ప్రభుత్వానికి భారీ ఆస్తి నష్టం వాటిల్లిందనీ. సమీపంలో ఉన్న ఏపీఎస్సిబి కాలనీ లేఔట్ కాపీలో ఒక ప్లాట్ నెంబర్ వేసి జిరాయితీ 5/1 సర్వే నెంబరు గల డాక్యుమెంట్లు అని చూపిస్తూ 2/1 బి ప్రొహిబిటెడ్ భూమిలో నిర్మాణం చేపడుతున్నారంటూ గోపాలపట్నం మండలం బుచ్చిరాజుపాలెం సచివాలయం సంఖ్య 210473 నిర్మాణానికి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్లాన్ ఇచ్చియున్నారనీ ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ అంటే ప్రభుత్వ భూమితో సమానం అటువంటి భూముల్లో ప్లానింగ్ అనుమతులు ఎలా వస్తుంది.? ఆ ప్లాన్ యొక్క బిపి నెంబర్, ఎస్ఎఫ్ఐ,డాక్యుమెంట్ పై సమగ్రంగా దర్యాప్తు జరిపి క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు ఈ నివేదిక వచ్చినంత వరకు అక్కడ జరుగుతున్న నిర్మాణాన్ని నిలిపివేయ వలసిందిగా అధికారులను కోరుతూ సోమవారం కలెక్టరేట్ నుండి నిర్మించిన ప్రజా సమస్యల పరిష్కార ప్రజా వేదిక లో లో కలెక్టర్ కు జీవీఎంసీ కలెక్టర్ మరియు జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన విశాఖ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు.

# లక్ష్మీపురంలో పిడుగుపడి రెండు గేదెలు మృతి

**నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.**మండలంలో గల లక్ష్మీపురం గ్రామంలో భారీ ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులతో పిడుగుపడి రెండు గేదెలు మృతి చెందాయి. లక్ష్మీపురం పంచాయతీ కేంద్ర గ్రామానికి చెందిన కొర్ర గంగాయ్ అనే రైతుకు చెందిన రెండు గేదెలు సోమవారం మేతకు వెళ్లిన క్రమంలో సాయంకాలం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగుపాటుకు గురై రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ దుక్కికు పనికొచ్చే గేదెలు పిడుగుపాటుతో చనిపోవడంతో వ్యవసాయం చేసి కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారుతుందని, సుమారు 50 వేల రూపాయల నష్టం వాటిల్లిందని, ఇప్పుడు తనకు దిక్కుతోచని పరిస్థితి నెలకొందని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతి చెందిన గేదెలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆమె వేడుకుంది.

# సబ్ డిపో డీలర్ ను తక్షణమే మార్చాలి.



**గుమ్మలక్ష్మీపురం.మే.26 పెన్ పవర్:**మండలంలో గల గొయిపాక పంచాయతీ లో నిత్యవసర వస్తువుల సబ్ డిపో లో పనిచేస్తున్న డీలర్ విధి నిర్వహణ సక్రమంగా చేయటం లేదని, ఆ డిపో రేషన్ లబ్ధిదారులు మీడియాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సోమవారం నాడు ఆ గ్రామానికి పత్రిక విలేఖరులు వెళ్లి సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా సబ్ డిపో రేషన్ లబ్ధిదారులు మాట్లాడుతూ,గత ప్రభుత్వం హయాములో మా సబ్ డిపోలో కిల్లక.జయమ్మ డీలర్ గా పనిచేసేది ఆమె సక్రమంగా రేషన్ బియ్యాన్ని ఇవ్వటం లేదని రేషన్ లబ్ధిదారులం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం జరిగింది, ఆ ఫిర్యాదు మేరకు ఆమెను తక్షణమే విధులనుండి తొలగించడం జరిగింది. ఆ స్థానంలో ప్రణహిత మహిళా సంఘం నుండి కిల్లక.సరోజిని అనే వ్యక్తిని తాత్కాలికంగా సబ్ డిపో లొ నీయమించడం జరిగింది, తదుపరి ఏడు నెలలు తరువాత,ఈ నెల నుండి తాతకాలికంగా పనిచేస్తున్నటువంటి కిల్లక.సరోజినీ తొలగిస్తూ మరల మొదట పని చేసే డీలర్ :-కిల్లక. జయమ్మ ను మల్లీ విధుల్లోకి అధికారులు నీయమించడం జరిగిందని వారు అన్నారు. ఆమెను మళ్ళీ అదే డిపోకు నీయమించడం సరికాదని.ఆమెను తక్షణమే తొలగిచి వేరే డీలర్ ను నియమించాలని లబ్ధిదారులు సంబంధిత అధికారులకు మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేసారు.

# మహానాడు కి ఉత్తర నియోజకవర్గం టిడిపి శ్రేణులు ప్రయాణం




**విశాఖ దక్షిణం పెన్ పవర్ మే 26 :**నేడు కడపలో జరగబోయే మహానాడుకి ఉత్తర నియోజకవర్గం నుండి ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఎంపీ భరత్ కార్యాలయం నుండి సోమవారం బయలుదేరిన బస్సులుకి విశాఖ లోక్ సభ సభ్యులు ఎం.భరత్ తెలుగుదేశం జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించిన మహానాడు నేటికీ కూడా జరగ టం ఆనందదాయకమని పేర్కొన్నారు. నాడు ఎన్టీ రామారావు ప్రారంభించిన మహానాడుని ఆదర్శంగా తీసుకుని నేడు చంద్రబాబు నాయు డు కొనసాగిస్తున్నారని అన్నారు.

# పసుపు పండుగా మహానాడుని విజయవంతం చేద్దాం



**గాజువాక పెన్ పవర్,మే26:** వాహనాలకు జండా ఊపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం , వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు ప్రారంభించారు
మే 27,28,29 తేదీలలో జరగబోయే పసుపు పండుగ మహానాడు ను విజయవంతం చేయడానికి 87వ వార్డ్ నుండి రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం , వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు బయలదేరుతున్న వాహనాలకు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సీనియర్ నాయకులు డీవీ అప్పారావు,కాండ్రేగుల శ్రీనివాసనాయుడు,బొడ్డేటి సత్తిబాబు,పోతల కృష్ణ, కడుపుట్ల శ్రీను, జోషఫ్,బొడ్డేటి దేముళ్ళు, కర్రి,కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి,బోండా అప్పలనాయుడు పాల్గొన్నారు.ద

# పాలిటెక్నిక్ ఆశావహులకు ఉచిత అవగాహన తరగతులు




**పెందుర్తి, పెన్ పవర్, మే :** జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదవాలనుకునే విద్యార్థులకు పదిరోజులపాటు నైపుణ్య శిక్షణా తరగతులను ఏర్పాటు చేసామని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. జూన్ 2వ తేదీ సోమవారం నుండి 11వ తేదీ బుధవారం వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ తరగతులు పాలిటెక్నిక్ కోర్సులో ఎన్ని బ్రాంచ్లున్నాయి, ఇంట్రెస్ట్ ఉన్న బ్రాంచ్ పై ప్రత్యేక వర్క్ షాప్, కంప్యూటర్ పై వర్క్ షాప్, పర్సనాలిటీ డెవలప్మెంట్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై వర్క్ షాప్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు గాజువాక, మద్దిలపాలెం, గోపాలపట్నం ప్రాంతాల నుండి ఉచిత బస్సులను ఏర్పాటు చేసామని పాలిటెక్నిక్ చదవాలనుకునే విద్యార్థులకు చక్కటి అవకాశమని ప్రతీ విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచు కోగలరని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 84980 53328, 80969 51452, 80741 01825, 63039 53129 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 6 ఫిర్యాదులు




**వేపగుంట, పెన్ పవర్, మార్చి 24 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఈఈకి 1, యుజిడి 1, వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్





- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకిత భావంతో పనిచేయాలి
- పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన
- అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి
- అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.
- అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికారు లు పరిష్కరించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 237 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 26 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కలిగేన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమా నికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్ప కుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అధికారుల సమక్షంలో అర్జీదారులతో స్వయం గా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ముందుగా భీమిలి మండలం చిప్పాడ గ్రామం నకు చెందిన సరగడ అప్పయ్యమ్మ భర్త నరస య్య రెడ్డి ఎల్ పి ఎం నెంబర్ 726 నకు సంబంధించి వెబ్ లాండ్ నందు 63/7 నకు బదులుగా 63/5 నమోదు చేశారని, దానిని సరి చేయుటకై మే 12 తేదీ న పిజిఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేయుట జరిగిందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. వెంటనే సదరు అర్జీదారుని సమస్య పై పూర్తి స్థాయిలో పరిష్కరించుటకు స్వయంగా పరిశీలించాలని భీమిలి మండల రెవెన్యూ అధికారిని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పెందుర్తి మండలం, చింతగంట్ల గ్రామంలో సర్వేనెంబర్ 57/2 నందు 200 గజాలలో ఇల్లు నిర్మించుకొనుటకు పట్టా మరియు పర్మిషన్ కొరకై అర్జీ సమర్పించినట్లుగా జెర్రీపోతుల గ్రామంలో నివసిస్తున్న చీపురుపల్లి నర్సింగరావు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. దీనిపై పెందుర్తి మండల రెవెన్యూ అధికారిని జిల్లా కలెక్టర్ వివరణ కోరుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వెంటనే సమస్యను పరిష్కరిం చాలని ఎమ్మార్వో ను ఆదేశించారు. ఆనందపు రం మండలం మామిడి లోవ గ్రామం నందు సర్వేనెంబర్ 85/5 నందు గవర గీత పేరున తప్పుడు దస్త్రమెంట్లతో జరిగిన రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి పరి ష్కరించవలసిందిగా జిల్లా రిజిస్ట్రార్ ను కలెక్టర్ ఆదేశించారు.అధికారులతో సమీక్ష సమావేశం.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూ టీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖ, ల్యాండ్ సర్వే, అటవీ శాఖ, పోలీస్ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీల కు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికా రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమై న సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యా లయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అర్జీదారులు వారి యొక్క అర్జీ వివరాలను తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏవైనా సందే హాలు ఉంటే అడగవచ్చని కలెక్టర్ తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చన్నారు,సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 237 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 94 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 58 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ ప్రజా వేదికకు 40 ఫిర్యాదులు స్వీకరణ





సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు

**అనకాపల్లి, పెన్ పవర్, మే 26 :** ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా పరిష్కార వేదికకు మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు మరియు చీటింగ్ తదితర అంశాలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్బి డి.వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ సర్వేలో పాల్గొన్న హెడ్మాస్టర్ మోహన్ రావు



**గోపాలపట్నం, పెన్ పవర్, మే 26 :** జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీ నగర్, ఈ బ్లాక్ ఆవరణలో ఉన్న భవిత సెంటర్లోను మరియు పాఠశాలలో ప్రవేశాలకు డోర్ టు డోర్ సర్వేలో భాగంగా ఈరోజు సమగ్ర శిక్ష అభియాన్ ఏఎస్ఓ బి గీత, ప్రధానోపాధ్యాయుడు ఎం మోహన్ రావు, ఐఈఆర్టి ఎం మాధవి గ్రామంలో ఉన్న పిల్లలను గుర్తించారు. ఇందులో భాగంగా మానసిక వికలాంగ విద్యార్థిని చెల్లుబోయిన దివ్యని గుర్తించారు. దివ్యను ఒకటవ తరగతిలో చేర్పుకున్నారు. ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గీత మాట్లాడుతూ లక్ష్మీనగర్ లోని భవిత సెంటర్లో సౌకర్యాలను తెలిపారు. పిల్లలను భవిత సెంటర్కు తీసుకురావడానికి తల్లిదండ్రులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రావెలింగ్ అలవెన్స్, స్కాలర్షిప్పులు మొదలైనవి కూడా ఇస్తున్నారని తెలిపారు. హెచ్ఎం మోహన్రావు మాట్లాడుతూ భవిత సెంటర్లో పిల్లలను కనిపెట్టడానికి ఒక ఆయా ఉందని, చదువు నైపుణ్యాలు నేర్పడానికి ఇద్దరు టీచర్లు ఉన్నారని, నెలలో ఆరు రోజులు ఫిజియోథెరపీ, డాక్టర్ వచ్చి ఫిజియోథెరపీ చేస్తారని, ఒక రోజు డ్రాయింగ్ టీచర్ వచ్చి డ్రాయింగ్ నేర్పుతారని చెప్పారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని గోపాలపట్నం మండలంలోని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం




జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అనకాపల్లి, పెన్ పవర్, మే 26 :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, అనకాపల్లి పట్టణం, రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం, గవరపాలెంలో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ యోగాంధ్ర – 2025 కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసుశాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేశారు. జిల్లా ఆయుష్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.లావణ్య, యోగా గురువులు శ్రీను, చంద్రిక, శివ, సతీష్, జగన్ తదితరుల మార్గదర్శనంలో అధికారులు, సిబ్బంది యోగా అభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది రోజూ విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి యోగా అత్యంత సమర్థవంతమైన మార్గం. క్రమంగా యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు, అని పేర్కొన్నారు. అలాగే యోగాను మన రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలి. ఇది మనం తీసుకునే ఆహారం లాంటిదే. దీర్ఘకాలికంగా చూస్తే యోగా వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు యోగా గురువు, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు బి.మోహనరావు, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, పోలీస్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణ, మస్తాంరావు, జిల్లా సిబ్బంది, ఎస్సైలు, సివిల్ మరియు ఏ.ఆర్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మనాభనగర్ లో కాలువ నిర్మాణానికి భూమి పూజ





**గోపాలపట్నం, పెన్ పవర్, మే 26 :** గ్రేటర్ విశాఖ 92వ వార్డు, పద్మనాభనగర్ శివారులో గెడ్డ కాలువకు రూ.11 లక్షల వ్యయంతో కూడిన పనులకు భూమి పూజ కార్యక్రమం విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే డ్రైనేజీ వ్యవస్థ

## గురజాడ కళాక్షేత్రం లలో పర్యటించిన

- వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్,



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 26 :** క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనా థన్, వి.ఎం.ఆర్.డి.ఎ. బాలల ప్రాంగణం మరియు గురజాడ కళాక్షేత్రం లలో పర్యటించి ప్రస్తుతం జరుగుతున్న మరమత్తు మరియు నిర్వహణ పనులను నిశితంగా పరిశీలించి, అన్ని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, పరిసరాలు అత్యంత శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అదేవి ధంగా నిర్వహణ గుత్తేదారుకు తగిన మార్పు లు, చేర్పులు సూచించారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, పరిపాలనాధికారి హేమంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల

సన్నాహాల్లో కొనసాగిన యోగాభ్యాసన కార్యక్రమాలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 26 :** విశాఖ వేదికగా జూన్ 21న జరగనున్న అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆరో రోజు పలు చోట్ల ఔత్సాహికు లు యోగాసనాలు వేశారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్స్ లో పాల్గొన్న విద్యార్థుల చేత జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు యోగాభ్యాసన ప్రక్రియలు నిర్వహించా రు. గోపాలపట్నం ఇండోర్ స్టేడియం, శొంఠియాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెందుర్తి, గాజువాక ప్రాంతాల్లో జరుగుతున్న సమ్మర్ క్యాంపులను యోగా వేదికలగా మార్చి ప్రత్యేక తర్ఫీదు అం దించారు. అలాగే స్థానిక ఆర్. కె. బీచ్ సమీ పంలో ఉన్న యోగా విలేజ్ లో సోమవారం ఉదయం నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులు జరిగాయి. అభ్యాసకులు, యోగా గురువులు, వివిధ యోగా అసోసియేషన్ల సభ్యులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, మే 26 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# కూటమి ప్రభుత్వంతోనే నీటి సమస్యలు పరిష్కారం



- దిగుబొండాపుట్టులో లక్ష 50 వేల రూపాయల జేజేఎం నిధులతో బోరుబావి నిర్మాణపనులు.
- టీడీపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.** కూటమి ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాల్లో నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ అన్నారు. మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, దిగుబొండాపుట్టు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా బోరుబావి నిర్మాణ పనులు సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిగు బొండపుట్టు గ్రామంలో త్రాగునీరు లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం నిధులు లక్ష 50వేల రూపాయలు కేటాయించి బోరుబావి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. టెండరు ప్రక్రియ పూర్తయితే త్వరలోనే గ్రామంలో నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టి పైపులు, టేపులు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరి గ్రామాలలో కనీసం అభివృద్ధిని పట్టించుకున్న పరిస్థితి లేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో బీటి రోడ్లు, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు, మంచి నీటి కల్పన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెసా కార్యదర్శి కె అర్జున్, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్నిబాబు, వార్డ్ మెంబర్ కె బలరాం, గ్రామస్తులు బి బలరాం, బి బిస్నాథ్, బిందు, రఘుపతి, ముకుంద, విశ్వనాధం, హతిరామ్, అర్జున్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 61 ఫిర్యాదులు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 26 :** ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు మే 26వ తేదీన 61 ఫిర్యాదులు రావడం జరిగినది ,ఈ ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం నగర పోలీసు కమి షనర్ డా.శంఖబ్రత భాగ్చి,ఆధ్వర్యంలో డి.సి. పి-01(ఎల్%ం% ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్., డి.సి.పి-02(ఎల్%ం% ఓ) డి.మేరి ప్రశాంతి, డి.మేరి ప్రశాంతి,ఐ.పీ.ఎస్. ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు ఉండి, నగర సబ్-డివి జన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 61 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేసినారు. డి.సి.పి-01(ఎల్%ం% ఓ) మరియు డి.సి.పి-02(ఎల్%ం% ఓ) ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య కు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల ని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశా లు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదా లు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబం ధించినవి మరియు సివిల్ కేసుల విషయం సం బంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న అన్నవరం ఈవో దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, మే 26 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం, సోమవారం అన్నవరం శ్రీ వీర వెంకటసత్యనారాయణ స్వామివారి ఆలయ కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ పిల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి కప్పస్తంభము ఆలింగనము చేయించి, తదుపరి స్వామి వారి దర్శనము, అనంతరము వేదపండితులచే వేద ఆశీర్వచనమిచ్చి పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు. స్వామివారి ప్రసాదాలు అందించారు.

# ఈవోగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన ఆర్జెసి వెంద్ర త్రినాధరావు





**సింహాచలం, పెన్ పవర్, మే 26 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం జూన్ 8వ తేదీన స్వామివారి స్వాతి నక్షత్రం రోజున అత్యంత వైభవంగా స్వాతి హెూమం మరియు నృసింహ జయంతి వేడుకలు జరుగుతాయని ఈవో వెంద్ర త్రినాధరావు తెలిపారు. సెలవు అనంతరము తిరిగి విధులకు హాజరైన సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు సోమవారం డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత నుండి బాధ్యతలు స్వీకరించారు.

తొలిత శ్రీ సింహాద్రినాదుని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు, నక్క ఆనంద కుమార్, ఆలయ అర్చకులు సీతారామాచార్యులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని, అనంతరం ఆలయ వేద పండితులచే వేద ఆశీర్వచనం, ఆలయ ఏఈఓ పిల్లా శ్రీనివాసరావు, ఎన్ ఆనంద్ కుమార్ స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, స్వామివారి ప్రసాదము అందజేశారు. తదుపరి ఈనెల 8వ తేదీన స్వామివారి స్వాతి నక్షత్రం రోజున అత్యంత వైభవంగా జరిపించుటకుగాను స్వాతి హెూమంలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఈవో వెంద్ర త్రినాధరావు తెలిపారు. స్వాతి హెూమం ఏర్పాట్లపై స్వామివారి కల్యాణ మండపం వివిధ విభాగాధిపతుతో కలసి పరిశీలించారు. వీరితో సహాయ ఈవోలు ఆనంద్ కుమార్, శ్రీనివాసరావు పర్యవేక్షణ అధికారి జివిఎస్కె ప్రసాద్, త్రిమూర్తులు, కంచి మూర్తి, మూలా వాసు, పిఆర్ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

# ఆర్టిస్టులకు లేబర్ చార్జీల అందక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

**పోర్ట్ అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై ఆర్టిస్టులకు అన్యాయం చేస్తున్నారు**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :**విశాఖ పోర్టు అథారిటీ పరిధిలో ఉన్న గోడల మీద కళారూపాలు (బొమ్మలు) వేసే పనికి కే సి ఎస్ కన్స్ట్రక్షన్ సంస్థ యాజమాన్యం కంఠం చంద్రశేఖర్ కాంట్రాక్టు తీసుకోవడం జరిగింది. ఈ పని పూర్తి చేయడానికి రాజు ఆర్ట్స్ ఆర్ట్స్ పదిమంది ఆర్టిస్టులను సుమారు సుమారుగా ఒక సంవత్సర కాలంలో పూర్తి చేశారు. ఒక లక్ష డెబ్బై వేల చదరపు అడుగులు పనులకు అడ్వాన్సు పోను 11 లక్షల రూపాయలు లేబర్ చార్జి చెల్లించవలసి ఉంది. దాదాపు 5 నెలలు గడిచిన ఆర్టిస్టులకు లేబర్ చార్జీల అందక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోర్ట్ అథారిటీ చైర్మన్ కీ రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. సంబంధిత పోర్ట్ అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై ఆర్టిస్టులకు అన్యాయం చేస్తున్నారు. ఇటువంటి కాంట్రాక్ట్ వలన విశాఖ పోర్టు అథారిటీకి ప్రతిష్ట పోతుంది. పోర్ట్ అధికారులు వెంటనే స్పందిం చాలని రెక్కలు ముక్కలు చేసి పనులు పూర్తి చేసిన ఆర్టిస్టులకు వెంటనే లేబర్ చార్జీలు ఇప్పించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నా లేనిపక్షంలో ప్రిన్సిపల్ ఎంప్లాయర్ పోర్ట దాటి వారికి వ్యతిరేకంగా సెంట్రల్ లేబర్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేస్తాం. నగరంలో ఉన్న ఆర్టిస్టు లు అందర్నీ ఐక్యం చేసి ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాం.
ఈ కార్యక్రమంలో వై రాజు ఎం సుబ్బారావు కె చంద్రశేఖర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మే 26 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.ం

# బీచ్ రోడ్ లో హెచ్.ఐ.వి. పై వినూత్న రీతిలో జానపద నృత్య ప్రచారం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 26 :**బీచ్ రోడ్ నందు గల సబ్మెరైన్ నందు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టుటకు నృత్య కళాకారులచే ఫోక్ మీడియా క్యాంపెయిన్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమిద స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రాజెక్ట్ డైరెక్టర్ డి వీరభద్రరావు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ వి వి ప్రసాద్ రెడ్డి మరియు సూపర్వైజర్ పార్థసారథి, పద్మాగారు, అకౌంటెంట్ తేజశ్రీ, అవుట్రీచ్ వర్కర్స్ బాకూరి మోహన్ రాజ్,పుకాల నాగేష్, పుల్లేటికుర్తి భాను, తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు. ప్రజలను జాగృతులను చేస్తూ నగరానికి చెందిన విశాఖరత్న కళాపరిషత్ టీమ్ వీధి నాటకాలను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి యాక్ట్ 2017 మరియు హెచ్ఐవి ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది . ఏ విధంగా వ్యాప్తి చెందదు .అనే అంశాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది విశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో పలు మురికివాడల్లో, కూడళ్లలో ఈ ప్రదర్శనలు నిర్వహించినట్టు నిర్వాహకురాలు షేక్ మదీనా తెలిపారు. కళాకారులు వై కే రాజు, ధనలక్ష్మి, డప్పు బాలు, ఓలేటి శంకర్, ఈశ్వరరావు, స్వామి తదితరులు అవగాహనా లఘు నాటికలు ప్రదర్శించారు.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం..





● మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్...

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 26:** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.
సోమవారం సీతంపేట ఐ.టి.డి.ఏ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐ. టి. డి. ఎ పిఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి
తో కలసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే దరఖాస్తుదారుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి,శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.
అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలన్నారు.
అర్జీదారులు తమ ఫిర్యాదులను మండల, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబందించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

**పిజిఆర్ఎస్ కు 135 వినతులు...**

సీతంపేట మండలం,మండ గ్రామ పంచాయతీ రాయమాను గూడ గ్రామస్తులు ఎస్. నవీన్ కుమార్, ఎస్.రమేష్,ఎస్. బాలకృష్ణలు తమ గ్రామంలో త్రాగునీరు సమస్యతో బాధపడుతున్నామని, గ్రామానికి మంచి నీటి ట్యాంక్ ను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.
సీతంపేట మండలం, కడగండివలస గ్రామం నుండి కుండంగి నాగమ్మ తన భర్త కుండంగి రజనీకుమార్ కుసిమి పి.హెచ్.సి. నందు %వీచీూ% గా (ఔట్ సోర్సింగ్) పని చేస్తూ మరణించారని, మానవతాదృక్పధంతో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు.
పాలకొండ పెదకాపు వీధి నుండి యడ్ల శ్రీనివాస కుమార్ కేంద్రీయ విద్యాలయం, ఐటిటి, పాలిటెక్నిక కళాశాలలను పాలకొండ - వీరఘట్టం మండలాల మధ్యలో నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేశారు.
ముకందాపురం గ్రామం నుండి సాంబయ్య తను ఆదివాసి జాతపు తెగకు చెందినవాడినని తన భార్య పేరు కుటుంబ కార్డులో నమోదు కాలేదని, అందువల్ల ప్రభుత్వ సంక్షేమాలను ఉపయోగించుకోలేకపోతున్నామని, కార్డులో భార్య పేరును నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.
శ్రీకాకుళం జిల్లా హిరమండలం, ఎగువ రుగడ గ్రామస్తులు ఎస్టి కులానికి చెందిన 60 కుటుంబాలు నివసిస్తున్నాయని, గ్రామంలో కరెంట్ సమస్య అధికంగా ఉందని, పాత కాలం నాటి కరెంట్ స్తంబాల వల్ల, సరఫరా సక్రమంగా ఉండటలేదని, కరెంట్ స్తంబాలు మార్చి కొత్త లైన్లు వేసి పూర్తి స్థాయిలో విద్యుత్ ను అందించాలని కోరుతూ దరఖాస్తు కలెక్టర్ కు అందజేశారు.
సీతంపేట మండలం పెద్దురు పంచాయితీ నుండి హిమర ఆదిలక్ష్మి గ్రామస్తులు గ్రామంలో మంచి నీటి సదుపాయం లేక కలుషిత నీరు తాగుడం వల్ల ఆరోగ్యం పాడైందని, తమ గ్రామంలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయని మంచి నీటి ట్యాంక్ మంజూరు చేయాలని దరఖాస్తులో కోరారు.
సీతంపేట మండలం, పూతికవలస పంచాయతీ పరిధిలోని చింతమాను కోలనీ నుండి మడంగి జనార్ధనరావు తనకు టైలరింగ్ మిషన్ ను మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు.
ఈ కార్యక్రమంలో సీతంపేట ఏ.పి.ఓ. సి.హెచ్.చిన బాబు, సీతంపేట ట్రైబల్ వెల్ఫేర్ ఇ.ఇ. రమాదేవి, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, డ్వామా పిడి కె. రామచంద్ర రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల,పశు సంవర్ధక శాఖఅధికారిడా.ఎస్.మన్మధరావు,డి.ఆర్.డి. ఏ. పి డి ఎమ్. సుధా రాణి, ఐసీడీఎస్ పిడి డా.టి.కనక దుర్గ డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ కె.చలపతిరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, సీతంపేట మండల రెవెన్యూ అధికారి పి. అప్పలరాజు
ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 లోగా సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఆధార్ కు అనుసంధానం కావాలి



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 26 :** సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం చేయాలని పార్వతీపురం డివిజన్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ రెడ్డి బాబురావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్ పిసిఐకు అనుసంధానం చేయుట తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్ పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరం గ్రామ, వార్డు సచివాలయ విభాగం, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. అయితే ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కాలేదని, ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ సచివాలయ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్ పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ఈ ఆధార్ సీడింగ్ జరిగితే ఐపిపిబి ఖాతాలో జమ అయి ఉన్న పథకాల నగదు ను ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ -ఎన్. ఇ.ఎఫ్.టి , ఐ. ఎం.పి.ఎస్, యు.పి. ఐ, కూడా చేసుకునే సౌకర్యం ఉందని వివరించారు. ఆధార్ సీడింగ్ ( ఎన్.పి. సి. ఐ మ్యాపింగ్) ఇంకా పూర్తి చేయని వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసును సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి




● సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన

● విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్య లత

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మే 26 :**ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న అదనపు ఎస్పీ పి.సౌమ్యలత సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన అదనపు ఎస్పీ విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యా దులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు
'ప్రజా సమస్యల పరిష్కారవేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీపి.సౌమ్యలత మే 26, సోమవారం నాడు నిర్వహించారు.
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లా డి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్య క్రమంలో భాగంగా అదనపు ఎస్పీ 32 ఫిర్యా దులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పా ల్పడినట్లు 4,ఇతర అంశాలకు సంబంధించి నవి 15 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించా లని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీ సు అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీ కరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి సిఐ బి.సుధా కర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొ న్నారు

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పద్మనాభం. పెన్ పవర్, మే 26 :**మండల కేంద్రమైన పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయ సమావేశం దూరంలో సోమవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని యోగాంధ్ర 2025 కార్యక్రమం లో భాగంగా సర్పంచ్ లు ఎంపీటీసీలు పంచా యతీ కార్యదర్శులు. సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ పథకం. సిబ్బంది వి ఆర్ పి లు ఈ కార్యక్రమము ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటి నుండే ప్రణాలికలు

**ప్రధావుపాధ్యాయుల వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 26:** రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాదనకు ఇప్పటినుండే సూక్ష్మ ప్రణాలికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం స్థానిక కాఫీ హౌస్ లో ఐటిడిఎ ఆధ్వర్యంలో జరిగిన ఎటిడబ్ల్యుఓలు, ప్రధానోపాధ్యాయుల వర్క్ షాప్ లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలు అసంతృప్తిగా ఉన్నయని, తదుపరి ఏడాదికి ఇప్పటి నుండే పక్కా ప్రణాళికతో విద్యార్ధులను సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి పాఠశాల వారీగా,ఫలితాల్లో వెనుక బాటును గుర్తించి ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబాటుకు కారణాలను విశ్లేషించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రణాలికలు సిద్ధం చేయాలన్నారు.జూన్ 03 నుండి పదవ తేదీలోగా విద్యార్ధులు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి గ్యాప్ లను గుర్తించాలని,విద్యార్ధుల లెర్నింగ్ స్కిల్స్ మెరుగు పరచాలని,ఉపాధ్యాయుల భోధన స్కిల్స్ మెరుగు పర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా విదార్ది వెనుకబడిన సబ్జెక్టులకు సంబంధించి ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఆయా విద్యార్ధులను దత్తత తీసుకోవాలని సూచించారు. తద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ వర్క్ షాప్ లో జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఓ అభిషేక్ గౌడ, గిరిజన సంక్షేమ డిడి ఎల్.రజని,డిఇఓ పి. బ్రహ్మాజీ రావు,ఎటిడబ్ల్యుఓ లు,ప్రదానోపాహ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలోని జీవీఎంసీ పార్క్ స్థలాలను కాపాడండి





ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో జీవీఎంసీ అధికారులు విఫలం

ప్రజా సమస్యలు పరిష్కరించలేని ప్రజా వేదిక దేనికి

జిల్లా కలెక్టర్ కు సామాజిక కార్యకర్త రజిని వినతి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 25:** జీవీఎంసీ జోన్ – 2, మధురవాడలోని ప్రభుత్వ పార్కు స్థలాలు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని కాపాడాలని వినతి పత్రాలు అందించిన పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త చేకూరి రజిని అన్నారు. సోమవారం ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఏడవ వార్డు బొట్టవానిపాలెంలో ఈడబ్ల్యూఎస్ లేఔట్, స్వతంత్ర నగర్ లో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం గతంలో జీవీఎంసీ పార్కు అభివృద్ధి చేసిందన్నారు. పార్కులోని 150 గజాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆలయం పేరుతో కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై ఈ నెల 5న జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, దీంతో ఈ నెల 19న జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించానని చెప్పారు. అధికారులు పట్టించుకోలేదని పైగా సమస్య పరిష్కారమైనట్టు మెసేజ్ వచ్చిందని వివరించారు. అదే విధంగా ఏడో వార్డులోని కళానగర్ లో గల జీవీఎంసీ కృష్ణ నగర్ పార్కును కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. స్వతంత్ర నగర్ లోని బ్రహ్మంగారి గుడి ఎదురుగా గల మరో జీవీఎంసీ పార్కు స్థలాన్ని కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. వీటికి అనధికారికంగా కరెంటు మీటరలను కూడా వేసేసారని వెల్లడించారు. కబ్జాలను అరికట్టి ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాల్సిన అక్కడి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆక్రమణదారులకు మద్దతుగా వాటికి శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని పార్కులను కాపాడాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం ఎండియు రద్దు నిర్ణయం వెనుకకు తీసుకోవాలి..

- రద్దు నిర్ణయం వలన 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయి..
- మన్యం జిల్లా ఎ. ఐ. టి.యు. సి ప్రధాన కార్యదర్శి ఆర్వి ఎస్ కుమార్.



**కురుపాం / పార్వతీపురం ,పెన్ పవర్, మే 26.**రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ద్వారా 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని కాబట్టి ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటిడిఎ పిఒ మరియు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ఆపాలని కోరుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా వినతులు అందచేస్తున్నామని తెలిపారు. రేషన్ పంపిణి చేసే వాహనాల ద్వారా రాష్ట్రంలో 20 వేలు కుటుంబాలు బ్రతికేవని అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆకుటుంబాలను రోడ్డు పాలు చేసే విధంగా ఇటీవల ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించిందని దీనిని ఆపాలని డిమాండ్ చేస్తున్నామని దీనికి మద్దత్తుగా ఎఐటియుసి పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి
దీనిపై ఒక నివేదిక ఇచ్చే విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా తెలియచేస్తున్నమని మానవతా దృష్టితో మరల వారిని గతంలో మాదిరిగానే నడిపించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో
ఎం. గౌరీశంకర్రావు, బి. ధనుంజయ, ఎం. కామేశ్వరరావు, కిమిడి అనంత్, చింతాడ రాజు, బోరబంద పైడిరాజు, వంగపండు నరేష్, గుడ్ల లోకేష్, జంజేటి ప్రసాద్, అంబటి శేఖర్, కాగాపు రామన్నదొర, పెళ్ళాం శ్రీనివాసరావు, సంపంగి లక్ష్మునాయుడు, చందక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుశాలలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

- ఎంజిఎన్ఆర్ఈజీఎస్ 7 కోట్ల నిధులతో పంచాయితీలో రహదారి నిర్మాణ పనులు.
- బాబుశాల పంచాయితి సర్పంచ్ మఠం బంగారమ్మ.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 26.**మండలంలో గల బాబుశాల పంచాయతీ పరిధిలో పలు గ్రామాలకు 7కోట్ల ఉపాధిహామీ పథకం నిధులతో రహదారి నిర్మాణ పనులకు పంచాయితి సర్పంచ్ మఠం బంగారమ్మ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాబుశాల పంచాయతిలో రోడ్డు సదుపాయం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నో ఏళ్లుగా సరైన రోడ్డు సదుపాయం లేక అత్యవసర పరిస్థితులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డు అంత చిత్తడిగా మారి వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీంతో పంచాయతీ ప్రజలతో కలసి గతంలో అనేక సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్ల విషయమై తమ గోడునువెలబుచ్చామన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి ఎంజి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు ఏడు లక్షలు మంజూరు చేసిందని, దీంతో రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించామని అన్నారు. మంజూరైన ఏడు కోట్ల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో బాబుశాల ప్రధాన రహదారి నుండి సిరగంపట్టు ప్రధాన రహదారి వరకు ఒక కిలోమీటర్, సిరగం పుట్టు ప్రధాన రహదారి నుండి జడిగూడ వరకు ఒకటిన్నర కిలోమీటర్, బాబుశాల ప్రధాన రహదారి నుండి బొండాపుట్టు గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లు, కొత్తపుట్టు గ్రామం నుండి కుమడ ప్రధాన రహదారి వరకు ఒకటిన్నర కిలోమీటర్లు తారు రోడ్లు వేయనున్నారని తెలిపారు. ఏడు కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో 8 కిలోమీటర్లు పంచాయతీలో రోడ్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన హయాంలో రోడ్డు లేని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరయ్యే విధంగా చూస్తానని, మంజూరైన రోడ్లు ఏడాదిలోపే పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత మఠం రాజేంద్రప్రసాద్, మినుముల అప్పారావు, ఉపసర్పంచ్ గణపతి, వార్డు మెంబర్లు పితంబరం, విజయ్ కుమార్, పెసా కమిటీ సభ్యుడు సుందర్ రావు, ఈశ్వరరావు, జలంధర్, పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసరాడ గ్రామంలో నాటు సారాకు వ్యతిరేకంగా గ్రామసభ







నవోదయం 2.0 భాగంగా అసరాడ సారా రహిత గ్రామంగా డిక్లరేషన్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 26:** నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ అసరాడ గ్రామంలో నాటు సార నిర్మూలన కొరకు గ్రామ సభ నిర్వహించటం జరిగింది. ఎక్సైజ్ సీఐ జె కూర్మనాధరావు ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, ఎస్సై అప్పలసూరి స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి సమక్షంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో నాటు సారా వలన ఏర్పడే అనార్థాలను గురించి వివరించారు.నాటు సారాను తయారు చేయటం, అమ్మటం వంటివి ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారము నేరమైనదని తెలియజేయడం జరిగింది. ఈ చర్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తేల్చి చెప్పారు.నాటు సారా కు సంబంధించిన ఫిర్యాదుల కోసం 14405 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించవచ్చునని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం అయినది. గ్రామాన్ని సారా రహితంగా మార్చేందుకు గ్రామ ప్రజలు స్థానిక సంస్థల ప్రతినిధులు అధికారులు అందరూ సంఘీభావం తెలియజేశారు. అసరాడ గ్రామాన్ని అధికారికంగా సారా రహిత గ్రామంగా డిక్లేర్ చేస్తూ తీర్మానం చేయడం జరిగింది. నాటు సారా వదిలిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కార్యచరణ చేపట్టటం జరుగుతుందని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా గ్రామాలలో నాటు సారా నిర్మూలనకు ప్రజల సహకారం పొందుతూ గ్రామాలన్నీ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ జే. కూర్మారావు, మండల డిప్యూటీ తహసీల్దార్ ధుమంతి సత్యనారాయణ, జీకే వీధి ఎస్సై అప్పలసూరి, ఎక్సైజ్ ఎస్సై ఎన్.రాంబాబు, వీఆర్వో ఎస్ కృష్ణారావు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కె. రమేష్,ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, ఆర్డి నాయుడు, డి.రవితేజ, జి. చంద్రావు, జి.శివ, మహిళా పోలీసు శాంతి డ్వాక్రా సంఘాల మహిళలు, యువత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి జిసిసి మేనేజర్గా సుగునాదం బాధ్యతలు

**చింతపల్లి పెన్ పవర్ మే 26:-** చింతపల్లి గిరిజన సహకార సంస్థ



(జిసిసి)మేనేజర్గా చల్లంగి సుగునాదం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాడేరు డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా, తదుపరి కార్యాలయ సూపరిండెంట్గా సేవలందించిన ఆయన, పదోన్నతిపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో చింతపల్లి జిసిసి మేనేజర్గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డిప్యూటీ మేనేజర్గా విధులు నిర్వర్తించిన దేవరాజు, అదనపు బాధ్యతలతో మేనేజర్గా కొనసాగిన విషయం తెలిసిందే. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుగునాదానికి జిసిసి సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం దిశగా సేవలందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ సూపరిండెంట్ రమణమూర్తి, సెల్స్‌మన్ శెట్టి చిన్నబ్బాయి, భారతి తదితర జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

## విమ్స్ లో వైద్యుల పోస్టుల భర్తీ కి ఇంటర్వ్యూలు




ఈనెల 29న విన్స్ లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ అర్హులైన వారు వెబ్సైట్ ను సందర్శించండి

విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 25:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల భర్తీ కోసం ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు అని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 28 వైద్య పోస్టులను భర్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులు రూ. 92,000 , సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ .1,60,000 వేతనంతో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం %ట్ట్రజూ://సఎవ.ఖజూ.అఱఎ.అఱ% వెబ్ సైట్ ను సందర్శించాలని కోరారు

ఖాళీల వివరాలు

అనస్తీషియా–10,న్యూరో సర్జరీ–03, కార్డియాలజీ–2, ఎమర్జెన్సీ మెడిసిన్–2, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)–3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ–1, మెడికల్ ఆంకాలజీ–1, ప్లాస్టిక్ సర్జరీ–1, ఎండోక్రైనాలజీ –1, పల్మనాలజీ–1, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ–1, జనరల్ మెడిసిన్ –2 మొత్తం 28 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగడదాం

- వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి
- వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఐదు జిల్లాల అసెంబ్లీ ఇంఛార్జ్లతో సమావేశం

**తాడేపల్లి:పెన్ పవర్, మే 26:** అక్రమ కేసులు, వేధింపులను గట్టిగా ఎదుర్కొని కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగడదామని వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఐదు జిల్లాల అసెంబ్లీ ఇంఛార్జ్లతో వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. గుంటూరు, ఎన్టీఆర్, క్రిష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల అసెంబ్లీ ఇంఛార్జ్లు, పార్లమెంట్ అబ్జర్వర్స్, జిల్లా అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు వైవీ సుబ్బారెడ్డి దిశానిర్దేశం చేశారు.

**వైవీ సుబ్బారెడ్డి ఏమన్నారంటే..**

వైయస్ఆర్సీపీ ని బూత్ లెవల్నుంచి సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తోంది.

గ్రామస్థాయి వరకూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామకం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైయస్ఆర్సీపీ నిరసన గళం వినిపిస్తూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలో.. ఎన్నికల ఫలితాలు వెలువడిన తేదీ జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో ఆరోజున ప్రజలతో కలిసి నిరసనలు చేపట్టడం, కలెక్టర్లను కలిసి హామీల డిమాండ్ పత్రాలను సమర్పించడం, చంద్రబాబు చేసిన మోసానికి నిరసనగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా కలిసి వచ్చేలా ఆయా నియోజకవర్గ ఇంఛార్జ్లు, నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని నేతలకు వైవీ సుబ్బారెడ్డి సూచన

అంకితభావం, కష్టపడేతత్వం, కెపాసిటీ ఉండే వ్యక్తులకు పార్టీ కమిటీల నియామకంలో ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజలకు మాట ఇచ్చి తప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేక పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలి

ప్రజలను విస్మరించి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను జనంలోకి తీసుకెళ్ళడంలో నియోజకవర్గ ఇంఛార్జ్లు సమన్వయంతో ముందుకెళ్ళాలి

అక్రమ కేసులు, వేధింపులను గట్టిగా ఎదుర్కొని కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లో ఎండగడదాం

# గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**మంథని: పెన్ పవర్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్ష ణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించిందని మంథని గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటి వరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు మూడు గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో దరఖాస్తు ఫామ్ పూర్తి చేయగలరని, మరిన్ని వివరాలకు కళాశాల పనివేళలో సంప్రదించగలరని ఆయన స్పష్టం చేశారు.

# సింహాచలంలో స్వర్ణపుష్పార్చన

**విశాఖపట్నం: పెన్ పవర్:** విశాఖ సింహాచల పుణ్య క్షేత్రంలో వరాహలక్ష్మీనృసింహ స్వామి వారికి బంగారు సంపెంగలతో స్వర్ణ పుష్పా ర్చన నిర్వహించారు భక్తులు. దేవ స్థాన వేద పండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు వైభ వంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్ర భాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్ర దాయబద్ధంగా నిర్వహించారు. అనం తరం ఆలయ మండపంలోకి దేవేరులు శ్రీదేవి, భూదేవితో శ్రీగోవిందరాజుల స్వామి వేంపుచేశారు. అనంతరం వేద పండితులు శాస్త్రోక్తంగా అర్చన నిర్వహించారు.

# చిన్నారిపై హత్యాచారం ఎమ్మెల్యసీ వరుదు కళ్యాణి స్ స్పందన

**విశాఖపట్నం: పెన్ పవర్:** కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల బాలికపై హత్యాచారంపై ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా స్పందించారు. విశాఖలో ఆమె మీడి యాతో మాట్లాడారు. ఈ ఘటన హృదయవిదారకమని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. మద్యం అమ్మకాలు పెరగడం, దిశ చట్టం నిర్వీర్యం చేయడం వల్లే మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

**విశాఖపట్నం: పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిష నర్ నీలం సాహ్ని, ఐఏఎస్ (రిటైర్డ్) దంపతులు సింహాచలంలో స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆమాలింగనము అనంతరము స్వామివారి దర్శనము తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి స్వామివారి జ్ఞప్తికను ప్రసాదాలను అందజేశారు వీరితో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు పిఆర్ఓ నాయుడు వి ఆర్ ఓ మణికంఠ తదితరులు ఉన్నారు

# చెంచాలను వదిలిపెట్టం: పేర్ని నాని

**విజయవాడ: పెన్ పవర్:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వల్లభనేని వంశీమోహన్ను పరా మర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరోగ్యం బాగా లేకున్నా కూడా వంశీని ప్రభుత్వం వేధిస్తోందన్న పేర్ని నాని.. ఎన్టీఆర్ పతనానికి వంగవీటి రంగా మరణం కారణమైన తరహాలోనే వంశీకి ఏమైనా జరిగితే వంశీ మరణమే టీడీపీ ప్రభుత్వాన్ని బలి తీసుకుం టుం దంటూ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెంచాగిరి చేస్తున్న ఎవరినీ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు.

# మంథని డిపోకు 30పల్లె వెలుగు బస్సులను మంజూరు చేయించండి

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన ఎస్ డబ్ల్యూ ఎఫ్- సిఐటియు నాయకులు**

**మంథని: పెన్ పవర్:** మంథని బస్సు డిపోలో ఇప్పుడున్న బస్సులకు అదనంగా మరో 30 పల్లె వెలుగు బస్సులను మంథని డిపోకు తెప్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్- సిఐటియు నాయకులు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్- సిఐటియు నాయకులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కలిసి వినతి పత్రం అందించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వినతిపత్రాన్ని చదివి వివరాలు తెలుసుకున్నారు. మంథని డిపోలో ఆర్డినరీ బస్సులు తక్కువగా ఉండటం వల్ల చిన్న చిన్న గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, బస్సులలో అధిక రద్దీ కారణంగా వృద్ధులకు , విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. అదేవిధంగా మంథని డిపోలో చాలా బస్సులు కాలం చెల్లి ఉన్నాయని, వాటి స్థానాల్లో కొత్తగా ఒక పది బస్సులు, బస్సులలో అధిక రద్దీని నివారించడానికి మరొక పది బస్సులు, మంథని నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, వాటి కొరకు మరొక పది బస్సులు మొత్తంగా 30 పల్లె వెలుగు బస్సులను ఇప్పుడున్న బస్సులకు అదనంగా మంథని డిపోకు తెప్పించాలని వారు మంత్రిని కోరారు. అన్ని విషయాలను సావధానంగా విన్న మంత్రి బస్సులు తెప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్- సిఐటియు పక్షాన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని డిపో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాపెల్లి రాజయ్య, సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎండియూ అపరేటర్ల ఆందోళన

**అమలాపురం: పెన్ పవర్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రేషన్ వాహనాలతో ఎమ్ డి యు ఆపరేటర్స్ ఆందోళన కు దిగారు. వచ్చేనెల 1వ తేదీ నుండి ఇంటింటికి రేషన్ సరఫరా వాహనాలు నిలిపివేయడంతో ఆందోళనకు దిగారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వాహనాలను కలెక్టర్ కార్యాలయం ఎదుట పెట్టి ఆందోళన చేసారు. ఓ ప్రభుత్వమా ..మా పొట్ట కొట్టొద్దు మా జీవన ఉపాధి తీసేసి నిరుద్యోగులుగా మార్చొద్దు అంటూ నినాదాలు చేసారు. ఎం డి యు ఆపరేటర్ ఆందోళనలో వైసీపీ నేతలు నేతలు పాల్గొన్నారు. జిల్లా వైసీపీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి , జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న 360 వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ సప్లై చేసిన వారందరూ నిరుద్యోగులుగా మారారు. ఇంటింటికి రేషన్ సప్లై చేయడంతో జగన్మోహన్ రెడ్డికి పేరు వస్తుందని వాహనాలను ఆపేశారని జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి మీద కక్ష తీర్చుకునేందుకే జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు కూటమి ప్రభుత్వం నిలిపివేస్తుందని అన్నారు.

# కరీంనగర్ వాసికే మావోయిస్టు పీఠం...

**కరీంనగర్, మే 26 పెన్ పవర్:**
మావోయిస్టు పార్టీ చీఫ్ నంబాల కేశవరావు పోలీస్ ఎన్ కౌంటర్లో మరణించడంతో ఇప్పుడు తదుపరి చీఫ్ ఎవరు అన్న విషయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. అందులో ముగ్గురి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వారిలో మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియాస్ గణపతి, ఆ తర్వాత ఆ పార్టీ సెంట్రల్ మిలిటరీక మిషన్ చీఫ్ గా ఉన్న తిప్పిరి తిరుపతి అలియాస్, వీరిద్దరితో పాటు పార్టీ సైద్ధాంతిక బాధ్యతలు చూస్తోన్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ దేవ్ జి పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియాస్ గణపతి ప్రస్తుత జగిత్యాల జిల్లా సారంగ పూర్ మండలం బీర్ పూర్ లో 1945లో జన్మించారు. ముప్పాళ్ల గోపాల్, శేషమ్మ దంపతులకు జన్మించిన ఆయన సైన్స్ పట్టా పొంది బీఏడీ పూర్తి చేశారు. కరీంనగర్ జిల్లాలో టీచర్ గా పని చేశారు. ఆ తర్వాత ఆయన పీపుల్స్ వార్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో దాదాపు 15 ఏళ్ల పాటు కేంద్ర కమిటీ కార్యదర్శిగా పని చేశారు. 2004లో పీపుల్స్ వార్, మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనమయి సీపీఐ మావోయిస్టు పార్టీగా అవతరించింది. నాటి నుండి 2018 వరకు ఆయన పార్టీ జనరల్ సెక్రటరీగా నాయకత్వం వహించారు. దేశంలోని 13 రాష్ట్రాల్లో మావోయిస్టు పార్టీని బలోపేతం చేసి రెడ్ కారిడార్ ఏర్పాటు చేశారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అత్యంత విధేయత, అద్భుత వ్యూహకర్త, పార్టీకి నిధుల సేకరణలోను విజయవంతమైన నాయకుడిగా మావోయిస్ట్ పార్టీ అతన్ని గుర్తించింది. భారత దేశంలో అత్యంత మోస్ట్ వాంటెడ్ లిస్ట్ లో ఉన్న వ్యక్తి గణపతి. ఇప్పటి దాకా పోలీసులు ఆయన ఆచూకి కనపెట్టిలేని రీతిలో అండర్ గ్రౌండ్ లో గడుపుతున్న వ్యక్తి. 2018 నవంబర్ లో ఆయన అర్థరైటిస్, ఉబ్బసం, మధుమేహం ఇతర వ్యాధుల కారణంగా , మరో వైపు వయో భారం వల్ల పార్టీ నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకుని ప్రస్తుతం చత్తీస్ ఘఢ్ఎన్ కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావుకు నాయకత్వం అప్పజెప్పారు. పార్టీ ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ గణపతి బాధ్యతలు ఎత్తుకుంటున్నారన్న వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బలగాలు పెద్ద ఎత్తున ఎన్ కౌంటర్లు చేస్తుండటంతో ఆ పార్టీ రక్షణకు ఆయన వ్యూహాలు, అనుభవం పనికి వస్తుందన్న చర్చ సాగుతోంది. అయితే వయో భారం కారణంగా మరో సారి ఆ బాధ్యతలు నిర్వర్తించలేరన్న ప్రచారం మరో వైపు వినబడుతుంది. అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమ బాధ్యతల్లో ఆయన ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి వినిపిస్తున్న మరో పేరు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జి. ఇతను మావోయిస్ట్ పార్టీలో అత్యంత నిపుణుడైన సైనిక నేతగా, గెరిల్లా దాడుల వ్యూహకర్తగా గుర్తింపు పొందారు. ఇతను కూడా గణపతి పుట్టిన ప్రాంతమైన జగిత్యాల జిల్లాకు చెందిన వాడే. పీపుల్స్ వార్ గ్రూప్ నడుస్తోన్న 1990లోనే ఉద్యమ పార్టీలో చేరారు తిరుపతి. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ని ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర కీలకమని మవోయిస్టు చరిత్ర చెబుతోంది. పీఎల్ జీఏ తొలి ప్లాటూన్ ఏర్పాటులో తిరుపతి అలియాస్ దేవ్ జి కీలక పాత్ర



పోషించారు. 2007లో జరిగిన దంతేవాజ గిదం పోలీస్ స్టేషన్ దాడికి నాయకత్వం వహించింది దేవ్ జీనే. ఈ దాడితో ఆయన పేరు మార్మోగింది. ఆ తర్వాత 2013లో చత్తీస్ ఘడ్ సుకామా జిల్లా దర్బాలోయలో జరిగిన దాడి దేశ చరిత్రలోనే అత్యంత విషాదంగా చెప్పుకున్న దాడి. ఈ దాడిలో 32 మంది కిపైగా చనిపోయారు. చత్తీస్ ఘడ్ మాజీ హెూం మంత్రి, సల్వాజుడం వ్యవస్థాపకుడు అయిన మహేంద్రకర్మ, నాటి చత్తీస్ ఘడ్ పీసీసీ చీఫ్ నందకూమర్ పటేల్, ఆయన కుమారుడు దినేష్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి వీసీ శుక్లా కూడా చనిపోయారు. ఈ దాడిని దేవ్ జీ, మల్లోజుల వేణుగోపాల్ రావు కలిసి ప్లాన్ చేసి అమలు చేసినట్లు పోలీసులు చెబుతారు. ఇలా దాడలకు ప్లాన్ చేయడంలోను, దాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో నిపుణిడిగా తిరుపతి అలియాస్ దేవ్ జీకి పేరు ఉంది. గతంలో నంబాల కేశవరావు పని చేసిన మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ కు చీఫ్ గా ప్రస్తుం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జి పని చేస్తున్నారు. నంబాల కేశవరావు మృతితో ష్టార్టీ చీఫ్ గా సైనిక నైపుణ్యం , దళిత సామాజిక వర్గం నుండి ఎదిగిన నేతగా దేవ్ జీకే అవకాశం ఉందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ దేవ్ జీ చీఫ్ గా పార్టీ ఎన్నుకుంటే అతని సారధ్యంలో మావోయిస్టు పార్టీ కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్రంగా స్పందించే దిశగా నడిపిస్తారని మాజీ మావోయిస్టులు చెబుతున్నారు. మావోయిస్టు పార్టీలో సీనియర్ గా మల్లోజుల వేణు గోపాల్ అలియాస్ సోను ఉన్నారు. ప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీలోను, పొలిట్ బ్యూరోలో సభ్యుడిగా ఉన్నారు. ఆజాద్ మరణం తర్వాత కేంద్ర కమిటి అధికార ప్రతినిధి బాధ్యతలను మల్లోజుల వేణు గోపాల్ నిర్వర్తిస్తున్నారు. ఈయన తెలంగాణ లోని పెద్ద పల్లి జిల్లా లో జన్మించారు, వెంకటయ్య, మధురమ్మకు ముగ్గురు కుమారులు, అందులో వేణు గోపాల్ చిన్న వాడు. పెద్ద పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి ఆ తర్వాత ఐటీఐ లో రేడియో, టీవీ మెకానిజం కోర్సు పూర్తి చేశారు. ఆ తర్వాత ఆ తర్వాత పై చదువులు చదివి ఎంటెక్ లో చేరారు. ఆస మయంలోనే ఉద్యమంలో చేరారు. ఉద్యమ నేతలు కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పార్టీ పిలుపు మేరకు వేణు గోపాల్ అటవీ బాట పట్టారు. మహారాష్ట్ర గడ్చిరోలి దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీకి నాయకత్వం వహించారు. పశ్చిమ కనుమల్లోని కేరళ నుండి గోవా వరకు పార్టీ విస్తరణలో వేణు గోపాల్ కీలక పాత్ర పోషించారు. 2010లో ఆజాద్ మరణం తర్వాత కేంద్ర కమిటీ అధికార బాధ్యతలు నిర్వర్తించారు. టెక్నాలిజీ వినియోగించే విషయంలో పార్టీని ముందుకు నడిపిన వ్యక్తిగా మల్లోజుల వేణుగోపాల్ కు పేరు. శాటిలైట్ ఫోన్ల వినియోగించే దిశగా పార్టీని తీసుకెళ్లారు. 2010లో దంతెవాడ లో సీఆర్పీఎఫ్ బలగాలపై దాడి లో 70 మంది చనిపోయారు. దీని సూత్రదారుల్లో వేణు గోపాల్ ఒకరని పోలీసులు అనుమానిస్తున్నారు. 2013లో చత్తీస్ ఘడ్ సుక్మ దాడిలో కాంగ్రెస్ నేతల పై దాడి లో దేవ్ జీతో పాటు మల్లోజుల వేణు గోపాల్ ప్రధాన సూత్రదారుడిగా పేరుంది. పార్టీ మిలిటరీ వ్యూహాలు, దాడుల్లో పాల్గొనడమే కాకుండా ఆయనకు పార్టీ సిద్ధాంతల పట్ల అత్యంత పట్టు కలిగిన వ్యక్తిగా పేరుంది. 69 ఏళ్ల వేణు గోపాల్ తదుపరి మావోయిస్ట్ చీఫ్ గా పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ సిద్ధాంతాల పట్ల పట్టు, సీనియారిటీ వంటి అంశాలు కలిసి వస్తుందన్న విశ్లేషణ ఉంది. అయితే వయోభారం, అనారోగ్య సమస్యలు, మతి మరుపు వంటి సమస్యలు ఆటంకం కావచ్చు అన్న చర్చ సాగుతోంది. అయితే ఈ ముగ్గురిలో ఎవరు మావోయిస్ట్ పార్టీ చీఫ్ అయినా.. వారు తెలుగు వారు అందునా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారే

# జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్..

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:**
జూన్ 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రానుంది. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... అన్ని కార్యాలయాల్లోనూ అమలు చేయనున్నా రు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం... స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇదే అంశంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. స్లాట్ బుకింగ్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభించనున్నామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. జూన్ 2 నుంచి అన్ని కార్యాలయాల్లోనూ స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రావాలని.... ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు,




మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్లో డిపార్ట్మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. పని భారం అధికంగా ఉన్న పఠాన్చెరువు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారునిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే అవసరం ఉండదు. కేవలం 10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. స్లాట్ బుకింగ్ చేసుకుంటేనే ఎంపిక చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ చేస్తారు. స్లాట్ బుకింగ్ చేసుకోకుండా వచ్చే వారి రిజిస్ట్రేషన్లు చేయరు. ఈ విధానంలో రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను అదే రోజు కొనుగోలుదారుకు అందజేస్తారు. నేరుగా %తీవస్త్రఅర్తీఫ్అశీఅ్.వశ్రీఖఅస్త్రుఅఖ.ప్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్దేశించిన సమయానికి నేరుగా విచ్చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.

# జూన్ 2 నుంచి కొత్త రెవెన్యూ..

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:**
గతంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రా మ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లు ఉండేవారు. వీరు భూములకు సంబంధించిన క్షేత్రస్థాయి రికార్డులను నిర్వహిం చేవారు. అలాగే పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకం గా వ్యవహరించేవారు. అయితే.. ఆ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సిబ్బందిని ఇతర శాఖలకు బదలాయించి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత ప్రభుత్వం.. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన అనుభవం ఉన్న వారికి జీపీవోలుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేర కు దరఖాస్తులు స్వీకరించారుగ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు. వీరిలో. ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలిం చిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ధరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు. రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించాల్సి ఉండగా.. పరీక్షలకు కొందరు మాత్రమే అర్హత సాధించారు. ఇందులో ఎంత మంది ఉత్తీర్ణత సాధి స్తారో వారిని నియమించి.. మిగిలిన వారి కోసం ప్రభుత్వ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నాయి. గ్రామస్థాయిలో అధికారులను నియమిస్తే.. పరిపాలన మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రభు త్వం.. గ్రామ పాలన అధికారి వ్యవస్థను తెరపైకి తెచ్చిం ది. జీపీవోలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారా నికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూమికి సంబంధించిన పట్టాలు, రికార్డుల నిర్వహణ, భూముల సరిహద్దుల వివాదాల పరిష్కరించేం దుకు వీరు ఉన్నతాధికారులకు సహాయపడనున్నారు. భూ ఆక్రమణలతో పాటు అనధికార విక్రయాలపై చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వ భూముల రక్షణకు ఈ అధికారిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంది. జనవరిలోనే దరఖాస్తులు స్వీకరించామని.. రాత పరీక్ష నిర్వహించనున్నామని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# ఆ నలుగురిపైనే చర్చ అంతా...

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:** తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు.సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తి సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి.ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్సులు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్)లు ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ – నాగార్జునల 'కుబేర' తీస్తున్నారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిలిమ్స్ నుంచి కాన్సెప్ట్ కంటెంట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి.టాలీవుడ్ ఇండస్ట్రీలో 'ఆ నలుగురు' అంటే వినిపించేది వీళ్ళ పేర్లే. గతంలో నట్టి కుమార్ వంటి నిర్మాతలు 'ఆ నలుగురూ' థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకుని చిన్న సినిమాలకు ఇవ్వడం లేదని ఆరోపణలు చేసిన రోజులు ఉన్నాయి. అయితే చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చినా ప్రేక్షకులు రావడం లేదని అగ్ర నిర్మాతలు చెబితే సమంజసం అనిపించింది కనుక ఎక్కువ విమర్శలు రాలేదు. నట్టి కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం కలగలేదు. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమా విడుదలకు అడ్డుపడుతున్నారనే ప్రచారం మొదలైంది. దాంతో ఇప్పుడు ఈ వ్యవహారం వేడెక్కింది.డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో 'దిల్' రాజు, అల్లు అరవింద్, ఏషియన్ సునీల్, సురేష్ బాబు కొన్నేళ్ళుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వాళ్ళ దగ్గర ఎక్కువ థియేటర్లు ఉన్నాయి. సొంతంగా కట్టుకున్నవి కొన్ని అయితే... లీజుకు తీసుకుని మెయింటైన్ చేస్తున్నవి మరికొన్ని.గతంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండేది. కానీ, ఇప్పుడు సురేష్ బాబు – ఏషియన్ సునీల్ కలిసి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దిల్ రాజు ఒక్కోసారి వీళ్ళతో కలిసి సినిమాలు కొని విడుదల చేస్తారు. మెజారిటీ తమిళ్ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ చేసేది వీళ్ళే. అల్లు అరవింద్ కూడా కొన్ని సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. 'కాంతార'ను తెలుగులో విడుదల చేసింది ఆయనే. 'బేబీ', 'పొలిమేర 2' వంటి సినిమాల విడుదల వెనుక ఉన్నది ఆయన గీతా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్. ప్రొడ్యూస్ చేసినవి కావచ్చు... డిస్ట్రిబ్యూట్ చేసేవి కావచ్చు... తమ తమ సినిమాలు థియేటర్లలోకి వచ్చేటప్పుడు ఒక విధంగా, తమ సినిమాలు లేనప్పుడు మరో విధంగా 'ఆ నలుగురు' వ్యవహరిస్తారని పేరుంది. ఏషియన్ సునీల్ ప్రొడ్యూస్ చేస్తున్న 'కుబేర' జూన్ 20న విడుదలకు సిద్ధమైనా... ఆ సినిమాను పక్కన పెడితే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో తమకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం కోసం మిగతా మిత్రులతో కలిసి థియేటర్స్ బంద్ వ్యవహారాన్ని ముందుకు తెచ్చారని ఇండస్ట్రీలో గుసగుస. 'ఆ నలుగురు' వీళ్ళేనని ఎవరూ పైకి చెప్పరని, అది అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ అని ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇప్పుడు ఏకంగా ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి నుంచి 'పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి' అంటూ స్టేట్మెంట్ రావడం గమనార్హం. మరి పవన్ క్యాంపు పేర్కొంటున్న 'ఆ నలుగురు' వీళ్లేనా? కాదా? అనేది తెలియాల్సి ఉంది.

# కరోనా జేఎనక 1 వేరియంట్...

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:**
జేఎన్1 వేరియంట్ కొవిండ్ –19 వైరస్‌కు సంబంధించిన వేరియెంట్‌లో ఉపవేరియెంట్. ఇది BA.2.86(పిరోలా) నుంచి పుట్టుకొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ఈ వేరియెంట్ ఇండియాలో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. విపరీతంగా కేసులు పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కేసులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేస్తున్నాయి.గతంలో వ్యాప్తి చెందిన ఒమిక్రాన్ వేరియెంట్ లక్షణాలే ఇందులో కూడా కనిపిస్తాయి. జలుబు, దగ్గు, గొంతునొప్పి, తల తిరగడం, అలసటగా ఉండటం దీని ప్రధాన లక్షణాలు. మరికొందరికి జ్వరం వస్తుంది. వాంతులు విరేచనాలు కూడా అవుతుంటాయి. భోజనం తినాలనే ఆసక్తి ఉండకపోవడం కూడా ఈ వ్యాధి లక్షణం. తల భారంగా ఉంటుంది. ఏ పని చేయాలన్నా సరే ఆసక్తి ఉండదు. ఈ లక్షణాలు వ్యాధి వ్యాప్తి చెందిన వారిలో కనిపిస్తాయి. కానీ నార్మల్‌గానే కనిపిస్తారు. అయితే వృద్ధులు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిలో ఈ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. వాళ్లు మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. ఈ వేరియెంట్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. దగ్గు తుమ్ముల ద్వారా వైరస్ విస్తరిస్తుంది. ఒకరు వాడిన వస్తువులు పట్టుకున్నా, వారు తిరిగిన చోట తిరిగినా సరే వ్యాధి సోకుతుంది.

ఈ వ్యాధి నుంచి రక్షణ పొందాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి
మాస్కులు ధరించాలి
చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి.
సామాజిక దూరం పాటించాలి
గాలి ధారళంగా వచ్చే గదుల్లో ఉండాలి.
రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి
వాక్సిన్ తీసుకోవాలి



వైరస్ సోకిన వాళ్లు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉండాలి, ప్రతి రోజూ ఆక్సిజన్ స్థాయి, ఉష్ణోగ్రతలను పరీక్షించుకోవాలి. లక్షణాలు ఎక్కువగా ఉంటే ఆసుపత్రిలో జాయిన్ అవ్వాలి. JN.1 వేరియెంట్ మిగతా కోవిండ్ వేరియెంట్స్‌తో పోల్చుకుంటే కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. మిగతా వేరియెంట్స్ వాప్తి కాస్త ఆలస్యంగా ఉంటే... ఇది చాలా త్వరగా వ్యాప్తి చెందే సామర్థ్యం కలిగి ఉంటుంది. చాలా మంది లక్షణాలు లేకుండా ఇది సోకుతుంది. మరికొందరికి తేలికపాటి లక్షణాలు ఉంటాయి. దీనిపై టీకాల ప్రభావం తక్కువగా ఉంటుంది. స్పైక్ ప్రోటీన్‌లో ఎక్కువ మ్యూటేషన్లు ఉండటం వల్ల వైరస్‌ను గుర్తించడం శరీరానికి కష్టమవుతుంది. కొన్ని సందర్భాల్లో గుర్తించడానికి అధునాతన జెనోమ్ సీక్వెన్సింగ్ అవసరం అవుతుంది. పది రోజులుగా వివిధ రాష్ట్రాల్లో నమోదు అయిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. కేరళలో దాదాపు 70 కేసులు, మహారాష్ట్రలో 44 కేసులు, తమిళనాడులో 34, ముంబైలో 100కిపైగా కేసులు, ఢిల్లీలో 30కిపైగా కేసులు నమోదు అయ్యాయి.

# దూరం ఆధారంగా టోల్...

**ముంబై, మే 26, పెన్ పవర్:** : కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణాన్ని సరళీకృతం చేసేందుకు కొత్త టోల్ విధానంపై పనిచేస్తోంది. హైవేలపై ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్ వసూలు విషయంలో అనేక సంస్కరణలు తీసుకువస్తోంది. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుకు కూడా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో మరో వినూత్న విధానం అందుబాటులోకి తెచ్చిందిదేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రాష్ట్ర ఎక్స్‌ప్రెస్‌వేలపై అపరిమితంగా ప్రయాణించేందుకు కేంద్రం కొత్త, వినూత్న విధానం అందుబాటులోకి తెచ్చింది. ఈ విధానం కింద, వాహనదారులు వార్షికంగా 3 వేల లఈరోపాయలు చెల్లించి ఏడాదిపాటు టోల్ చెల్లించకుండా ప్రయాణం చేయవచ్చు. ప్రతి టోల్ గేట్ వద్ద విడిగా ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం వల్ల, ఈ పథకం వాహనదారులకు సమయం, ఖర్చు ఆదా చేస్తుంది. ప్రస్తుత ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థతో ఈ ప్యాకేజీ అనుసంధానం అవుతుంది, కాబట్టి అదనపు డాక్యుమెంట్లు అవసరం లేదు. ఫాస్ట్‌ట్యాగ్‌ను రీఛార్జ్ చేయడం ద్వారా ఈ సౌలభ్యాన్ని పొందవచ్చు. ఈ విధానం దీర్ఘకాలిక ప్రయాణికులు, వ్యాపారవేత్తలకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.వార్షిక ప్యాకేజీతోపాటు, దూరం ఆధారిత టోల్ విధానం కూడా ప్రవేశపెట్టనుంది. ఈ విధానంలో, 100 కిలోమీటర్ల దూరానికి 50 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. స్థానికంగా తరచూ ప్రయాణించే వాహనదారులు, చిన్న వ్యాపారులు ఈ ఎంపికతో ఆర్థిక భారం తగ్గించుకోవచ్చు. ఈ విధానం టోల్ చెల్లింపుల్లో పారదర్శకతను పెంచడమే కాక, టోల్ గేట్ల వద్ద రద్దీని తగ్గించడానికి దోహదపడుతుంది. అయితే, గతంలో ప్రతిపాదిత 30 వేల రూపాయలతో 15 ఏళ్లపాటు అపరిమిత ప్రయాణం అనే జీవితకాల ఫాస్ట్‌ట్యాగ్ ఆలోచనను ప్రభుత్వం విరమించుకుంది. దీనిని అమలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ కొత్త టోల్ విధానం జాతీయ రహదారులపై ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని పెంచుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థ ద్వారా టోల్ సేకరణ సులభతరం కావడంతో, రహదారి నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు సమకూరుతాయి. ఈ పథకం రాష్ట్రాల సమన్వయంతో త్వరలో అమలులోకి రానుంది, ఇది విజయవంతమైతే రాష్ట్ర రహదారులకు కూడా విస్తరించే అవకాశం ఉంది. ఈ విధానం వాహనదారులకు ఆర్థిక సౌలభ్యం కల్పించడమే కాక, రహదారి రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మారుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ పథకం అమలులో సాంకేతిక సమస్యలు, రాష్ట్రాల మధ్య సమన్వయం వంటి సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది.

## గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటు
## వరల్డ్ హైడ్రోజన్ సమిట్ లో ఎంఓయూపై సంతకాలు

**హైదరాబాద్: పెన్ పవర్:**గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు కానుంది. నెదర్లాండ్స్లో జరుగుతున్న ప్రపంచ హైడ్రోజన్ సమిట్ లో ఇందుకు సంబంధించి భారత్కు చెందిన జునో జౌలె గ్రీన్ ఎనర్జీ ప్రై.లి. జర్మనీ ఎనర్జీ ట్రేడింగ్ కంపెనీ అనుబంధ సంస్థ సెలెక్ట్ న్యూ ఎనర్జీస్ జీఎంబీహెచ్ సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఏటా మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా తయారు చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంస్థలు నిర్ణయించాయి. దీనిద్వారా ఇక్కడ ఎలక్ట్రోలసిస్ ద్వారా 180 వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ కూడా ఉత్పత్తి కానుంది. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో అభివృద్ధి చేస్తారు. ఇందుకు మొత్తం 1.3 బిలియన్ డాలర్ల (రూ.10 వేల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నారు. సముద్ర నీటిని మంచి నీరుగా మార్చే ప్లాంట్నూ ఇందులోనే ఏర్పాటు చేస్తారు. ఈ ఎంఓయూపై జేజే గ్రీన్ ఎనర్జీ సంస్థ సీఈఓ రాయపాటి నాగశ రత్, సెలెక్ట్ న్యూ ఎనర్జీస్ జీఎంబీహెచ్ ఎండీ ఫెలిక్స్ డేంజ ర్లు సంతకాలు చేశారు.

# బార్ లో యువకుడి హత్య



**హైదరాబాద్: పెన్ పవర్:**రామంతపూర్ లోని గుడ్డే బార్ లో ఆదివారం రాత్రి పవన్ కుమార్ అనే యువకుడి హత్య జరిగింది. రాత్రి పటేల్ నగర్ కు చెందిన పవన్ కుమార్ అలియాస్ కళ్యాణ్ మిత్రులు శ్రవణ్ మరో ఇద్దరు రామంతపూర్ లోని గుడ్ డే బార్ లో మద్యం సేవిస్తున్నారు. శ్రవణ్ కు అతని మిత్రులకు మాట మాట పెరిగి గొడవ జరగడంతో మధ్యలో విడిపించడానికి వెళ్లిన పవన్ కుమార్ ను బలంగా కొట్టిన శ్రవణ్ దీంతో అతను అక్కడికక్కడే కుప్పకూలిపోయడు. పోలీసులు వెంటనే హాస్పిటల్ కి తరలించారు. పవపక అప్పటికే మృతి చెందాడు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో పవన్ కుమార్ అన్న యాక్సిడెంట్ లో చనిపోయాడు. ఉన్న ఇద్దరు కుమారులు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

## రాష్ట్రస్థాయి థీమ్ యోగా కార్యక్రమాలు
## సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభం

**విజయవాడ: పెన్ పవర్:** బీఆర్టీఆఎస్ రోడ్డులో రాష్ట్రస్థాయి థీమ్ యోగా కార్యక్రమాలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైయాయి. నగరం నలుమూలల నుంచి యోగా ఔత్సాహికులు, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. 26 జిల్లాల్లో 26 రోజుల పాటు 26 ఇతివృత్తాలతో యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగం చేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు వుంటాయి. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ జరగనుంది. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం వుంటింది. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలకు నాలుగైదు పర్యాటక ప్రాంతాల్లో యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పే కార్యక్రమాలు వుంటాయి. జూన్ 21న విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయి. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా యోగా పోటీల నిర్వహణ వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు హాజరయ్యారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ గిరీశ పీఎస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీలు, అమరావతి యోగా కేంద్ర యోగా ఔత్సాహికులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ..

## డబ్బు కంటే కులమే గొప్పదని నేర్చుకున్నాను: ఎంపి గడ్డం వంశీ

**భూపాలపల్లి: పెన్ పవర్:**కాళేశ్వరం పుష్కరాలకు తనకు ఆహ్వానం ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ స్పందించారు. డబ్బు కంటే కులమే గొప్పదని నేర్చుకున్నాను, కులానుసారంగా నాయకులు ఎలా ప్రవర్తిస్తున్నారో చూశాను. నన్ను ఆహ్వానించకపోవడంతో బాధపడ్డాను, రాజ్యాంగం ప్రకారం కులాలకు సంబంధం లేకుండా మనుషులు దేవస్థానాలను వెళ్లొచ్చని మరొకసారి గుర్తుచేస్తున్నానని అన్నారు.బ

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల: పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు అభిషేక సేవలో దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. సోమవారం నాడు శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేసిన గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి టి.సి.డి.శేఖర్ రావు, కర్ణాటక లోకాయుక్త జస్టిస్ బి.ఎస్.పాటిల్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సినీనటి సురేఖవాణి, మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ విప్ వెంకట్రావు, గోల్డ్ మాన్ విజయ్ కుమార్, మల్లికార్జున అప్పు స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## విద్యుత్ తీగ పడి వివాహిత మృతి

**మేడ్చల్: పెన్ పవర్:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బైక్ పై వెళ్తున్న కుటుంబం మీద విద్యుత్ తీగ పడింది. ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలు అయ్యాయి. మేడ్చల్ జిల్లా కీసర నాగారం మున్సిపాలిటీ పరిధిలో దంపతులు సురేష్, మౌనిక, మూడేళ్ల బాబు శ్రేయాస్తో కలిసి బైక్పై వెళ్తుండగా ఈదురు గాలులకు విద్యుత్ తీగ తెగిపడింది. దాంతో మౌనిక తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సురేష్, బాబు శ్రేయాస్ల పరిస్థితి విషమంగా వుంది.

## వెంకటగిరి కోర్టు పరిసరాల్లో 144 సెక్షన్ అమలు.సిఐ ఏవీ రమణ

**నెల్లూరు: పెన్ పవర్:**వెంకటగిరి కోర్టు పరిసరాల్లో 144 సెక్షన్ BNS(భారతీయ న్యాయ సంహిత) ప్రకారం సెక్షన్ 163 అమలులో వుననట్లు స్థానిక సిఐ ఏవీ రమణ వెల్లడించారు. ఓ కేసుకు సంబంధించి పొదలకూరు పోలీసులు నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసి వెంకటగిరి కోర్టులో హాజరు పరుస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు కు చోటు చేసుకోకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. కోర్టు పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. కోర్టు పరిసరాలకు 200 మీటర్ల లోపు నలుగురికి మించి ఎవరు గుంపులుగా ఉండకూడదని ఈ సెక్షన్ కోర్టు కార్యక్రమం పూర్తయ్యే వరకు అమలులో ఉంటుందని అయన అన్నారు.

# ముందుడబ్బులు ఎవరిస్తారు... ఇందిరమ్మ లబ్ధిదారుల ప్రశ్నలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ఊపందుకోవడం లేదు. డబ్బులేని కారణంగా.. నిరుపేద లబ్ధిదారులు ముగ్గు పోసుకునేందుకు ముందుకు రావడం లేదు. మరోవైపు గృహ విస్తీర్ణాన్ని 600 చదరపు అడుగులకు పరిమితం చేయడం కూడా ఈ పథకం ప్రగతికి ప్రతిబంధకమవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా.. రేవంత్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు పొందిన 47 వేల 235 మంది లబ్ధిదారుల్లో.. ఇప్పటివరకు కేవలం 17 వేల 982మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. కొందరు అసలు తమకు ఇళ్లు వద్దని చెబుతున్నారు. సిమెంట్, ఇటుక, స్టీలు వంటి వాటి ధరలు భారీగా పెరగడంతో.. లబ్ధిదారులు పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు.ఇంటి నిర్మాణం మొదలుపెట్టాలంటే.. కొంత మొత్తంలో అయినా డబ్బు అవసరం. బేస్‌మెంట్ వరకు కట్టాలంటే కనీసం లక్షా యాభైవేల వరకు ఖర్చవుతుంది. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయ్యాకే లక్ష రూపాయల బిల్లు వస్తుంది. అయితే.. తొలుత లక్షన్నర పెట్టుబడి పెట్టి పనులు ప్రారంభించడం పేదలకు కష్టమవుతోంది. అప్పుచేసి చేసి నిర్మాణం ప్రారంభిద్దామనుకున్నా.. బిల్లులు వస్తాయో, రావోననే ఆందోళన చాలామందిలో ఉంది.ఆర్థికంగా కాస్త మెరుగ్గా ఉన్న లబ్ధిదారులు.. 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. ఇంత చిన్న ఇల్లు కట్టుకుంటే ప్రయోజనం ఏంటనే అభిప్రాయంతో చాలామంది ఉన్నారు. పిల్లలకు, ఏదైనా ఫంక్షన్లు అయినా అసౌకర్యంగా ఉంటుందనే భావనలో ఉన్నారు. కానీ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 600 చదరపు అడుగులకు మించి ఇల్లు కట్టుకుంటే.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిగా పరిగణించరని అధికారులు చెబుతున్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు.. మంజూరు పత్రం తీసుకున్న 45 రోజుల్లోపు ఇంటికి అవసరమైన మెటీరియల్.. అంటే స్టీలు, సిమెంట్, ఇటుక, ఇసుక, కిటికీలు, తలుపులు సమకూర్చుకోవాలి. ఈ నిబంధన ఇబ్బందికరంగా ఉందని లబ్ధిదారులు చెబుతున్నారు. మార్క్ అవుట్ ఇచ్చాక.. 90 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇదీ సమస్యగానే ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మంజూరు పత్రాలను కూడా వెనక్కి ఇచ్చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామాన్ని తొలి విడత పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. మొత్తం 94 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశారు. వీరిలో 56 మంది తమకు ఇల్లు వద్దంటూ మంజూరు పత్రాలు వెనక్కి ఇచ్చేశారు. నిర్మాణం ప్రారంభించేందుకు తమ వద్ద డబ్బులు లేని కారణంగానే మంజూరు పత్రాలను వెనక్కి ఇచ్చామని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పైలెట్ గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందని తెలుస్తోంది.

## ఉస్మానియాలో 1000రూపాయలే అద్దె...

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వివాదం కొనసాగుతుండగానే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడంపై కొత్త వివాదం చెలరేగింది. విద్యార్థి సంఘాలు భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుత వీసీ గత ఇన్‌ఛార్జి వీసీ హయాంలో ఈ కేటాయింపులు జరిగాయని అంగీకరించారు. ప్రొఫెసర్లకు రూ. 40,000 అద్దె వసూలు చేస్తుండగా.. ప్రైవేటు వ్యక్తులకు రూ. 1,000కే కేటాయించడంపై విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడంపై సమగ్ర విచారణ జరిపి, దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం ఇంకా కొనసాగుతుండగానే.. ఇప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) భూ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించారనే ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఈ విషయంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.ఓయూలోని ప్రొఫెసర్లకు కేటాయించాల్సిన క్వార్టర్లను కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు కేటాయించి, ఈ ప్రక్రియలో పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. సమగ్ర విచారణకు డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వ్యక్తులకు క్వార్టర్స్ ఇవ్వడంపై ఓయూ వైస్ ఛాన్సలర్ ని విచారించగా.. క్వార్టర్లు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే.. ఈ కేటాయింపులు తన హయాంలో జరగలేదని.. గతంలో ఇన్‌ఛార్జి వీసీగా ఉన్న వ్యక్తి ఈ క్వార్టర్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ప్రస్తుత వీసీ వెల్లడించారు. మినిట్స్ బుక్‌లో ఈ విషయాన్ని తాను కూడా చూసినట్లు పేర్కొన్న ఆయన.. తనకు ఈ విషయంతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.వీసీ వివరణ పట్ల విద్యార్థి సంఘాలు తీవ్రంగా స్పందించాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు క్వార్టర్స్ కేటాయించడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓయూ ప్రొఫెసర్లు ఈ క్వార్టర్స్‌లో నివాసముంటే వారి వేతనం నుంచి నెలకు రూ. 40,000 కట్ చేస్తారని, కానీ అదే క్వార్టర్లను ప్రైవేటు వ్యక్తులకు మాత్రం కేవలం రూ. 1,000 కే ఇవ్వడాన్ని విద్యార్థి సంఘాలు తప్పు పడుతున్నాయి. ఈ భారీ వ్యత్యాసం అవినీతికి నిదర్శనమని.. దీనిపై సమగ్ర విచారణ జరిపి, ఈ ఇష్యూకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వాస్తవానికి.. ఓయూలో ఉన్న క్వార్టర్లు ప్రొఫెసర్లకు కేటాయిస్తే వారి నుంచి రూ. 40,000 అద్దె వసూలు చేస్తున్నారు. బయట ఇదే సౌకర్యాలున్న ఇళ్లకు ఇందులో సగం చెల్లిస్తేనే సరిపోతుండటంతో, అంత మొత్తం చెల్లించడానికి ప్రొఫెసర్లు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. దీంతో ఆ క్వార్టర్లు ఖాళీగా ఉంటున్నాయి. ఈ ఖాళీలను పూరించడానికి, లేదా వాటి ద్వారా కొంత ఆదాయాన్ని పొందడానికి కొందరు అధికారులు ఈ క్వార్టర్లను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించినట్లు చెబుతున్నారు.అయితే.. ప్రొఫెసర్లకు సైతం తక్కువ అద్దెకు, అంటే మార్కెట్ రేటుకు అనుగుణంగా కేటాయిస్తే వారు ఉండటానికి అవకాశం ఉంటుందని విద్యార్థి సంఘాలు, కొంతమంది ప్రొఫెసర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో అధికారులు పునరాలోచన చేసి, యూనివర్సిటీ ప్రయోజనాలను కాపాడాలని.. విద్యార్థుల, ఉపాధ్యాయుల హక్కులను గౌరవించాలని వారు కోరుతున్నారు. ఈ వివాదం ఓయూ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశం ఉందని, కాబట్టి దీనిపై పారదర్శకమైన విచారణ జరిపి, దోషులను శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి

## ఆ 96 వేల రేషన్ కార్డులు రద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ పౌరసరఫరాల శాఖ చేపట్టిన క్షేత్రస్థాయి విచారణలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గత ఆరు నెలలుగా బియ్యం తీసుకోని రేషన్‌కార్డుల వివరాలను సేకరించగా.. ఏకంగా 96 వేల కార్డులు అనుమానాస్పదంగా తేలాయి. అధికారులు చేపట్టిన విచారణలో మే 22 వరకు మొత్తం 6 వేలకు పైగా రేషన్ కార్డులు అర్హత లేనివిగా గుర్తించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అనేక సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ప్రాథమికంగా ఉండటంతో.. భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఈ అవకాశాన్ని కొందరు అనర్హులు సద్వినియోగం చేసుకుని అక్రమంగా రేషన్‌కార్డులు పొందుతున్నారని తెలుస్తోంది. మే మొదటి వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 90.71 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. వాటి పరిధిలో 2.93 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నట్లు అంచనా. వీరి కోసం ప్రభుత్వం ప్రతి నెలా 1.90 లక్షల టన్నుల బియ్యాన్ని డీలర్లకు పంపిస్తోంది.సన్న బియ్యం పథకం అమలు అయిన తర్వాత ఎక్కువగా నిరుపేదలు రేషన్ తీసుకోవడానికి బారులు తీరుతున్నా.. 1.6 లక్షల మంది మాత్రం పత్తాలేకుండా పోయారు. ఎక్కడా వారు రేషన్ తీసుకుంటున్నట్లు రికార్డులు లేవు. దీంతో.. పౌరసరఫరాల శాఖ వారి జాబితా తీసి.. ఆయా మండలాల్లో తహసీల్దార్ల ద్వారా క్షేత్రస్థాయి విచారణ చేయిస్తోంది. లబ్ధిదారులు సదరు చిరునామాలో నివసిస్తున్నారా, లేదా మరణించారా అని పరిశీలిస్తున్నారు. విచారణలో.. వందేళ్ల వయస్సు పైబడి చనిపోయినవారు కూడా రేషన్ లబ్ధిదారుల జాబితాలో పెద్ద సంఖ్యలో ఉన్నట్లు గుర్తించారు. మరికొందరికి రెండు వేర్వేరు కార్డుల్లో పేర్లున్నట్లు కూడా సమాచారం. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయానికి పంపిస్తున్నారు.రేషన్‌కార్డుల విచారణలో సూర్యాపేట జిల్లా 100 శాతం విచారణను పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కామారెడ్డిలో 83 శాతం, సిరిసిల్లలో 68 శాతం, కరీంనగర్‌లో 63 శాతం విచారణ పూర్తయ్యింది. అయితే.. 12 జిల్లాల్లో మాత్రం ఈ విచారణ ఇంకా మొదలే కాలేదు. ఇప్పటివరకు జరిగిన విచారణలో, కామారెడ్డిలో 726, సిద్దిపేటలో 519, ఖమ్మంలో 371, సిరిసిల్లలో 360, కరీంనగర్‌లో 330, యాదాద్రిలో 176, మెదక్‌లో 106 కార్డులు అనర్హమైనవిగా తేలాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విచారణ పూర్తయిన తర్వాత.. వరుసగా ఆరు నెలల నుంచి రేషన్ తీసుకోని వారిని.. అర్హత లేకున్నా.. రేషన్ కార్డులు పొందిన వారి కార్డులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాల సమాచారం. ఇది ప్రభుత్వ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి సహాయపడుతుంది. అంతే కాకుండా.. ఈ కేవైసీ చేయించుకోని వారి కార్డులను కూడా తొలగించే అవకాశాలు ఉన్నాయి.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్ని చాటి చెప్పేలా మా ‘షష్టి పూర్తి’ చిత్రం ఉంటుంది- ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్

### ‘షష్టి పూర్తి’ లాంటి మంచి సందేశాత్మక చిత్రాలు సమాజం కోసమైనా సక్సెస్ అవ్వాలి- ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్ లో రూపేశ్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన చిత్రం ‘షష్టిపూర్తి’. ఈ సినిమా మే 30న విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక శనివారం (మే 24) నాడు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఈస్ట్ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ , పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

‘మనం ఎవరో తెలియకుండానే ప్రేమించేది తల్లి.. తనకు తెలియని ప్రపంచాన్ని కూడా భుజాలపై ఎక్కించుకుని మరీ మనకు చూపించేది తండ్రి’.. అంటూ ట్రైలర్ ప్రారంభంలో హీరో చెప్పే డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ తరువాత ‘సరిగ్గా లేనివాటిని సవరించడం నా కర్తవ్యం.. న్యాయాన్ని కాపాడటం నా వృత్తి’ అంటూ హీరో కారెక్టరైజేషన్‌ను చెప్పే డైలాగ్.. ‘మనసుని కాకుండా మనిషి అలవాట్లను ప్రేమించే నువ్వు మార్పు గురించి మాట్లాడకు’ అని రాజేంద్ర ప్రసాద్ చెప్పే ఎమోషనల్ డైలాగ్‌తో కథలోని ఎమోషన్ అర్థం అవుతుంది.. ‘అన్నీ అనుకున్నట్టు జరిగే అది జీవితం ఎందుకు అవుతుంది?’.. ‘అసలు ఇలాంటి పరిస్థితి నాకే కాదు ఎవ్వరికీ రాకూడదు’ అంటూ ట్రైలర్ చివర్లో చూపించిన సీన్లతో కథలోని సంఘర్షణ అందరికీ తెలుస్తుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో

లిరాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూలి .. “షష్టి పూర్తి’ టైటిల్‌తో కథ నా వద్దకు వచ్చినప్పుడు ఆశ్చర్యపోయాను. వయసుకు తగ్గ పాత్రలు నాకు ఒక్కడికే వస్తున్నాయా? అని ఆశ్చర్యం వేసింది. నేను నిజ జీవితంలో షష్టి పూర్తిని తప్పించుకోవాలని ప్రయత్నించాను. కానీ ఇలా సినిమా రూపంలో ‘షష్టి పూర్తి’ జరిగింది. అది నటుడిగా నా అదృష్టం. ఈ రోజు ఇక్కడకు నా కోసం వచ్చిన నా సోదరులైన రామ్మోహన్, ప్రసాద్ గార్లకు థాంక్స్. మేం ఎప్పుడు కలిసినా కూడా రాజకీయాల గురించి మాట్లాడుకోం. పెళ్లి సమయంలో నా పాటే.. చావు సమయంలో నా పాటే.. ఇక షష్టి పూర్తి టైంలో పాట లేదండి అని కొందరు అనేవాళ్లు. ఇప్పుడు ఆ ‘షష్టి పూర్తి’ పాట కూడా వచ్చింది. మళ్లీ ఆ పాటను ఇళయరాజా గారు చేయడం మరో అదృష్టం. ఇక పవన్ ప్రభ మ్యూజిక్ టేస్ట్ మామూలుగా ఉండదు. కీరవాణి గారితోనూ ఓ పాట రాయించుకున్నాడు. చైతన్య ప్రసాద్ ఎన్నో గొప్ప పాటల్ని రాశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్ని చాటి చెప్పేలా మా చిత్రం ఉంటుంది. తల్లిదండ్రుల పెళ్లిని బిడ్డలు చూడలేరు.. అలా బిడ్డలు చూడగలిగే తల్లిదండ్రుల పెళ్లే మా ఈ ‘షష్టి పూర్తి’. అర్చనతో ఇన్నేళ్ల తరువాత కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా హీరో, నిర్మాత రూపేశ్ ఈ చిత్రం కోసం ఎంతో కష్టపడ్డారు. ఆకాంక్ష చక్కగా నటించారు. ఇది మన తెలుగు వారందరి సినిమా. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి’ అని అన్నారు.

లిశాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూలి .. “షష్టి పూర్తి’ లాంటి చక్కటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. మా అన్నయ్య రాజేంద్ర ప్రసాద్ గారు నాకు ఎప్పుడూ అండగా నిల్చున్నారు. ఆయన సినిమా చూస్తే చాలు మా కష్టాలన్నీ, ఒత్తిళ్లు పోతాయి. ఈ మాటలు నేను కాదు సాక్ష్యాత్తు పీవీ నరసింహారావు గారు అన్న మాటలే. కుటుంబ విలువల్ని కాపాడాలని ‘ఆ నలుగురు’ సినిమాతో సందేశాన్ని ఇచ్చారు. పిల్లలే తల్లిదండ్రులకు మళ్లీ పెళ్లి అంటూ ‘షష్టి పూర్తి’ చేస్తే కలిగే ఆనందం గురించి మాటల్లో చెప్పలేం. మళ్లీ కుటుంబ విలువల్ని చాటి చెప్పేందుకు ఈ చిత్రం వస్తుంది. ఇలాంటి చిత్రాలు సమాజం కోసం సక్సెస్ అవ్వాలి. అర్చన గారిని చూస్తే నాకు పాత సినిమాలన్నీ గుర్తుకు వచ్చాయి. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి’ అని అన్నారు.

శాసనసభ సభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూలి .. ‘రాజేంద్ర ప్రసాద్ గారు నాకు మంచి ఆప్తులు. ఆయన ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చాను. సినిమా ఫంక్షన్లో పాల్గొనడం ఇదే మొదటి సారి. రూపేశ్ గారికి ఈ చిత్రంతో మంచి విజయం దక్కాలి. చైతన్య ప్రసాద్ పాటలు నాకు చాలా ఇష్టం. ఆ నలుగురు సినిమా అన్నా, ఆయన రాసిన పాటలన్నా నాకు చాలా ఇష్టం. నాకు అన్న ఎన్టీఆర్ గారు తరువాత, రాజేంద్ర ప్రసాద్ గారంటే చాలా ఇష్టం. ‘షష్టి పూర్తి’ చిత్రం పెద్ద విజయం సాధించాలి. అందరికీ ఆల్ ది బెస్ట్’ అన్నారు

లిహీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూలి .. ‘మా సినిమా కోసం వచ్చిన రామ్మోహన్ గారికి, ప్రసాద్ గారికి థాంక్స్. మా చిత్రం కోసం పెద్ద పెద్ద టెక్నీషియన్లు పని చేశారు. అది నా క్రెడిట్ కాదు. ఇంత మంచి కథ నా వద్దకు రావడం నా అదృష్టం. ఈ క్రెడిట్ అంతా కూడా దర్శకుడు పవన్‌దే అవుతుంది. రాజేంద్ర ప్రసాద్ గారితోనే ఇకపై అన్ని చిత్రాలు చేయాలనిపిస్తుంది. ఏడాది క్రితం సినిమా షూట్ అయిపోయింది. ఏడాది పాటుగా ఈ మూవీని భుజాన మోస్తూనే ఉన్నారు. అర్చనమ్మతో షూటింగ్ చేస్తుంటే.. ఇంట్లో అమ్మతో ఉన్నట్టు అనిపించేది. మా లాంటి కొత్త వారితో పని చేసేందుకు వచ్చిన ఆకాంక్ష గారికి థాంక్స్. చైతన్య ప్రసాద్ గారు ఈ కథను మాకంటే ఎక్కువగా నమ్మారు. ఆయన సపోర్ట్ వల్లే మేం ఇక్కడి వరకు రాగలిగాం. ఇలాంటి కుటుంబ కథను, విలువలు చెప్పే కథను నేను చిన్న స్కేల్‌లో చూపించలేను. కథకు ఇంత భారీతనం అవసరం. అందుకే అలాంటి కాస్ట్, ఇళయరాజా గారు, తోట తరణి వంటి వారిని తీసుకున్నాం. మే 30న మా చిత్రం విడుదల అవుతోంది. రెండ్రోజుల్లోనే నా డబ్బులన్నీ తిరిగి వస్తాయి’ అని అన్నారు.

లిదర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూలి .."షష్టి పూర్తి’ సినిమా ఇంత బాగా రావడానికి సహకరించి పని చేసిన ప్రతీ ఒక్కరికి థాంక్స్. అందరికీ మా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారి లాంటి గొప్పవారితో పని చేసే అవకాశం ఇచ్చిన రూపేశ్ గారికి థాంక్స్. ఈ చిత్రానికి చైతన్య ప్రసాద్ గారు పెద్ద కొడుకు లాంటి వారు. మాకు ఇంత మంచి సంగీతం ఇచ్చిన ఇళయరాజా గారికి, ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి గారికి థాంక్స్. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

లినటి అర్చన మాట్లాడుతూలి .. ‘మా ‘షష్టి పూర్తి’ సినిమా కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఆకాంక్ష చాలా మంచి నటి. ఎంతో గొప్ప టాలెంట్ ఉన్న నటి. పవన్ ప్రభ తన తల్లి పేరుని పెట్టుకున్నాడు. సినిమాలోని ప్రతీ ఎమోషన్‌ను తన తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్నాడు. రాజేంద్ర ప్రసాద్ గారు ఓ సినిమాలో ఉంటే.. అందులో అన్నీ ఉన్నట్టే. ఏ పాత్రలోకైనా, ఏ సినిమాలోకి అయినా ఆయన పరకాయ ప్రవేశం చేస్తారు. ఆయన చాలా గొప్ప నటులు. మళ్లీ రెండు దశాబ్దాల తరువాత రాజేంద్ర ప్రసాద్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. మళ్లీ ఇళయరాజా గారి సంగీత సారథ్యంలో పని చేయడం సంతోషంగా ఉంది. మా అందరినీ పవన్ ప్రభ ఒక చోటకు తీసుకు వచ్చారు. హీరోగా, నిర్మాతగా రూపేశ్ ఈ చిత్రానికి వంద శాతం న్యాయం చేశారు. అసలు ఈ రోజుల్లో ఓ సినిమా తీయడం, ముగించడం ఓ యాగం, విష పరీక్ష లాంటిది. ఇలాంటి ఓ సినిమాను తీయడం అంత సులభం కాదు. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

లిహీరోయిన్ ఆకాంక్ష సింగ్ మాట్లాడుతూలి .. “షష్టి పూర్తి’ సినిమా నాకు ఎంతో ప్రత్యేకం. ఈ మూవీతో నాకు ఓ మంచి ఫ్యామిలీ దొరికింది. ఈ మూవీ అందరినీ ఏడ్పిస్తుంది.. నవ్విస్తుంది.. ఎమోషన్స్‌తో కదిలిస్తుంది. జానకి లాంటి మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. రాజేంద్ర ప్రసాద్ గారితో మళ్లీ నటించడం ఆనందంగా ఉంది. అర్చన గారిని చూస్తే మా అమ్మగారే గుర్తుకు వచ్చారు. ఇళయరాజా గారి సంగీతం మా సినిమాకు బలం. మే 30న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

లిలిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ మాట్లాడుతూలి .. ‘తుమ్మలపల్లి కళాక్షేత్రం అంటే నాకు చాలా ఇష్టం. ఈ స్థలం నాకు ఎంతో మంది స్నేహితుల్ని ఇచ్చింది. ఈ సినిమాకు పాటలు రాయమని పవన్, రూపేశ్ నా వద్దకు వచ్చారు. ఇళయరాజా గారి సంగీత సారథ్యంలో పాటలు రాయమని చెప్పారు. అది నేను నమ్మలేదు. టికెట్ వేసి చెన్నైకి తీసుకెళ్లే వరకు నమ్మలేదు. ఇళయారాజా గారి స్టూడియోలోకి వెళ్లడంతో నాకు గర్భగుడిలోకి వెళ్లినట్టు అనిపించింది. నేను ఎంతో మందికి పాటలు రాశాను. కానీ ఇళయరాజా గారికి రాసే అవకాశం నాకు ‘షష్టిపూర్తి’ టీం ఇచ్చింది. ఈ టీంకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను’ అని అన్నారు.

# టాలీవుడ్ పెద్దలు రాజకీయం

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ పెద్దల తీరుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తికి గురయ్యారు. గత ప్రభుత్వం ఎంత వేధించినా.. ప్రస్తుత ప్రభుత్వం టాలీవుడ్ సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా ఉంది. ఎలాంటి ప్రతిపాదన వచ్చినా అంగీకారం తెలియచేస్తోంది. అయినప్పటికీ టాలీవుడ్ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. సినీ పరిశ్రమ వైపు నుంచి కుట్రలు చేయడానికి కూడా వెనుకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం సినీ పరిశ్రమను చూసే విధానం కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీనంతటికి కారణం సినీ పరిశ్రమ పెద్దలే. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టాలీవుడ్ చాలా సమస్యలు ఎదుర్కొంది. మినిమం టిక్కెట్ రేటును పది రూపాయలుగా ఖరారు చేశారు. అక్కడి నుంచి మెగాస్టార్ చిరంజీవి చేతులు జోడించి జగన్ ను వేడుకునే వీడియో విడుదల చేయడం వరకూ టాలీవుడ్ అనేక అవమానాలు ఎదుర్కొంది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే.. హీరోలు వచ్చి వ్యక్తిగతంగా కలిసి దండాలు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం ఉండేదన్న విమర్శలు వచ్చాయి. చివరికి టిక్కెట్ రేట్లను పెంచడానికి అనేక షరతులు పెట్టారు. వ్యక్తిగతంగా వచ్చి కలిస్తేనే టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి జీవోలు వచ్చేవి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇండస్ట్రీ గుర్తింపు ఇస్తామని కూడా ప్రభుత్వం టాలీవుడ్ పెద్దలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత మంది టాలీవుడ్ పెద్దలు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. అప్పటి నుంచి సినీ పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అవసరాన్ని అయినా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. టిక్కెట్ రేట్ల పెంపుదల జీవోలు ఇస్తోంది. షూటింగ్‌లకు అనుమతుల విషయంలో ఆలస్యం కావడం లేదు. స్వయంగా టాలీవుడ్ అగ్రహీరో డిప్యూటీ సీఎంగా ఉండటంతో సమస్యలు ఉండవనుకున్నారు. కానీ ఇప్పుడు కొంత మంది డిప్యూటీ సీఎం సినిమానే టార్గెట్ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. థియేటర్లు యజమానుల చేతుల్లో లేవు. నలుగురు చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఆ నలుగురు కలిసి థియేటర్లు మూసేద్దామని ప్లాన్ చేశారు. అది కూడా పవన్ సినిమా ఎదురుగా ఉన్న సమయంలో. దీంతో కుట్రలేమిటో అర్థమైపోయింది. టాలీవుడ్ మీద గత ప్రభుత్వం కుట్రలు చేస్తూంటే.. ఈ ప్రభుత్వంపై టాలీవుడ్ పెద్దలే కుట్రలు చేస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉండటంతో పవన్ కల్యాణ్ కూడా అసహనానికి గురవుతున్నారని అంటున్నారు. అందుకే తమకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్నారని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్ల విషయంలో చర్యలకు పవన్ సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ పెద్దలంతా కలిసి చంద్రబాబును కలవకపోవడంతో వారి ఇంటెన్షన్ ఏమిటో తెలిసిపోతుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం పట్ల సినిమా పెద్దలు వ్యవహరిస్తున్న తీరు చూసిన తర్వాత చాలా మంది.. జగన్ లా ఉంటేనే సినిమవాళ్లకు తిక్క కుదురుతుదని మంచిగా ఉంటే ఇలాగే రాజకీయ కుట్రల్లో భాగమవుతూంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ మొత్తం నలుగురి చేతుల్లో ఉందని..వారంతా కలిసి ఈ పనులు చేస్తున్నారని అంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అడిగినట్టు టికెట్ రేట్స్ పెంచుతూ... అడిగినన్ని షోలకు అనుమతులు ఇవ్వడంలో పవన్ కళ్యాణ్ ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా ముందుకు వెళుతుంటే... ఆయన సినిమా విడుదల సమయంలో అడ్డంకులు సృష్టించడం పట్ల ఘాటుగా స్పందించారు. టాలీవుడ్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను స్వీకరించినట్టు తెలిపారు. అలాగే, థాంక్స్ చెప్పారు. ఇప్పటినుంచి వ్యక్తిగత హోదాలో వచ్చే టాలీవుడ్ నిర్మాతలను కలిసేది లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎటువంటి చర్చలకు తావు లేదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తామని వివరించారు. సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ తీసుకు రావాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. థియేటర్ల ఆదాయం, వాటి వసతుల మీద నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు పెడుతున్న టికెట్ రేటు, అందుకు పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాలను సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చర్చించారు” అని ఏపీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. థియేటర్లు లీజుకు తీసుకున్న వ్యక్తుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా? లేదా? టికెట్ రేట్స్ పెంచినప్పుడు అందుకు తగ్గట్టుగా పన్ను కట్టారా? లేదా? అనేది చూడమని ఆదేశించారు. పార్కింగ్ ఫీజ్ నుంచి పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ వరకు ఎక్కువ రేటుకు అమ్మడం పట్ల అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# కుప్పంలో చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ....



**తిరుపతి, మే 26, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబకొత్త ఇంటి గృహప్రవేశం అంగరంగ వైభవంగా సాగింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో సొంత ఇంటిని నిర్మించుకున్నారు. వేకువ జామున శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి.. కుటుంబ సభ్యులకు కలిసి గృహప్రవేశం చేశారు. ఈ వేడుకకు సుమారు 25 వేల మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు. సొంత నియోజకవర్గంలో ఇల్లు కట్టుకోవాలనే ఆయన చిరకాల కోరిక నెరవేరింది. ఈ వేడుకలు పసుపు కుంకుమలతో మహిళలను ఆహ్వానించడం విశేషం. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ అభిమాన నేత గృహప్రవేశంలో భాగస్వామ్యులయ్యారు. ఈ గృహప్రవేశంతో కుప్పంలో సందడి వాతావరణం నెలకొంది. కొద్ది రోజుల కిందట గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని హంగులతో దీనిని నిర్మించారు.మూడున్నర దశాబ్దాలుగా కుప్పంనియోజకవర్గ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు చంద్రబాబు. అక్కడ సొంత ఇల్లు కట్టుకోవాలని చాలాకాలంగా భావిస్తూ వచ్చారు. స్థానికంగా ఇల్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు సైతం విమర్శలు చేసేవి. అందుకే సొంత ఇంటిని నిర్మించుకోవాలని కొన్నేళ్ల కిందట నిర్ణయించుకున్నారు చంద్రబాబు. కుప్పంలోని శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ పరిధిలోని శివపురం వద్ద రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. అన్ని హంగులతో ఇంటిని నిర్మించి ప్రారంభోత్సవం చేసుకున్నారు. కాగా శనివారం రాత్రికి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కుప్పం చేరుకున్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం మధ్యాహ్నం అక్కడకు చేరుకున్నారు. పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ లో ఉన్నారు. గృహప్రవేశ ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు.గృహప్రవేశ వేడుకల్లో మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు.. వారి కుమారుడు దేవాన్ష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లోకేష్ దంపతులు కుప్పం చేరుకున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు మూడు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని నేరుగా కుప్పం చేరుకున్నారు. గృహప్రవేశ వేడుకకు భారీగా ఏర్పాట్లు చేశారు. సుమారు 25 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మించారు. శనివారం రాత్రి బంధుమిత్రులకు, విఐపి లకు విందు వడ్డించారు. ఇందుకుగాను ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. 25 వేల మంది సాధారణ ప్రజలకు, 2000 మంది వీఐపీలకు భోజనాలు సిద్ధం చేశారు.కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి ఆహ్వానాలు పంపారు. ప్రతి ఒక్కరూ గృహప్రవేశానికి వచ్చి భోజనం చేసి వెళ్లాలని టిడిపి శ్రేణులకు సూచనలు అందాయి. మరోవైపు పసుపు కుంకుమలు ఇచ్చి మహిళలకు సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించారు. కుప్పంలో పండుగ వాతావరణం లో చంద్రబాబు గృహప్రవేశం జరిగింది. టిడిపి శ్రేణులు తమ సొంత కార్యక్రమంలో భావించి ఏర్పాట్లలో మునిగిపోయాయి.

# మన్యంలో సిరులు కురిపిస్తున్న బిర్యానీ ఆకులు



**విజయనగరం, మే పెన్ పవర్:** వ్యవసాయ దండగ అన్నమాట ఇటీవల ప్రతి నోటా వినిపిస్తుంది. దానికి కారణాలు లేకపోలేదు. సరైన నీటి వసతి లేకపోవడం, ప్రకృతి విపత్తులు, చీడపీడలు, మద్దతు ధర లేకపోవడం, సాగు ప్రోత్సాహం కరువు అవ్వడం వంటి కారణాలతో వ్యవసాయం అంటేనే ఒక రకమైన భావం ఏర్పడింది. రైతులు సైతం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఎంచుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో సరికొత్త సాగు విధానంలో అడుగుపెట్టిన కొంతమంది రైతులు విజయవంతం అయ్యారు. సంప్రదాయ పంటలకు భిన్నంగా.. అధిక ఆదాయం ఇచ్చే పంటలను పండించి లక్షలు, కోట్లు ఆర్జించిన వారు ఉన్నారు. అటువంటి వారు మిగతా వారికి ఆదర్శంగా మారుతున్నారు.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఉత్తర్ దినాజ్ పూర్ జిల్లా లఖిపూర్ గ్రామానికి చెందిన సుకుమార్ బర్మన్ అనే యువరైతు వినూత్నంగా ఆలోచించాడు. 2007లో తొలిసారి బిరియాని ఆకు సాగు మొదలుపెట్టాడు. తనకున్న నాలుగు ఎకరాల్లో.. ఒక ఎకరాను బిరియాని ఆకు కోసం వదిలేశాడు. నాటిన మొక్కలు మూడేళ్ల తర్వాత చెట్లుగా ఎదిగాయి. వాటిని విక్రయిస్తే క్వింటా రూ.2500 వరకు పలికింది. బియ్యం క్వింటా వెయ్యి రూపాయలు కూడా రాని రోజులు ఇవి. ఆ లాభంతో ఉబ్బితబ్బిబైన సుకుమార్ బర్మన్ ఇతర రైతులను అటువైపు ప్రోత్సహించాడు. దీంతో ఆ జిల్లా వ్యాప్తంగా బిర్యానీ ఆకు సాగు విస్తరించింది. ఎకరా పొలంతో మొదలుపెట్టిన సాగు.. ఎనిమిది వందల ఎకరాలకు చేరింది. 100 కోట్ల టన్నుల దాకా దిగుబడి వస్తోంది. చెట్లనుంచి దూసిన ఆకులను గ్రేడ్లను బట్టి విభజించి ఎండబెట్టే బాధ్యత మహిళదే. దీంతో మహిళలకు కూడా ఉపాధి దొరుకుతుంది. బిర్యానీ ఆకు సాగులో ప్రతి మూడేళ్లకు ఒకసారి రైతు 5 లక్షల వరకు లాభ పొందుతున్నాడు. రైతులంతా కలిసి దీన్ని సుమారు 400 కోట్ల పరిశ్రమగా మార్చారు అంటే.. ఏ స్థాయిలో మార్పు చేశారో అర్థం అవుతోంది.పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన గూడలు అధికంగా ఉండేవి. 15 ఏళ్లు వచ్చేసరికి బాలికలకు అక్కడ వివాహం చేసేవారు. బాలురు సైతం చిన్న చిన్న పనులకు బయటకు వెళ్లేవారు. అటువంటిది ఇప్పుడు ఆ గిరిజన గ్రామాల్లో బాల్యవివాహాలు తగ్గాయి. బాలికలతో పాటు బాలురు విశాఖతో పాటు విజయనగరంలో పాలిటెక్నిక్ డిప్లమోలలో చేరుతున్నారు. దానికి కారణం ప్రకృతి వ్యవసాయం. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఓ 30 గిరిజన గూడల్లో ఆర్ఫ్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. పూర్తిగా మట్టిలోని సహజ పోషకాలను నమ్మి చేసేదే ఈ తరహా వ్యవసాయం. ఓ పంట కింద అంతర్ పంటలను వేస్తూ.. అవి పరస్పర పోషకాలుగా మారేలా చూస్తారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి ఆగస్టు దాకా ఖాళీగా ఉండే పంట పొలాల్లో వంగ, బీర, సొర తదితర కూరగాయల సాగు చేపడుతున్నారు. ఇక్కడ రైతులు ఎకరం పొలంలోనే ఏడాదికి 25 రకాల పంటలను వేస్తున్నారు. ఏటా ఎకరాకు మూడు లక్షల రూపాయల ఆదాయం వస్తుండడంతో తమ పిల్లలను చదువుకు ప్రోత్సహిస్తున్నారుఅంతరించిపోతున్న బార్లీ సాగును ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశాడు సెతాన్ దుర్జేయ్ అనే యువకుడు. లద్దాక్ ప్రాంతంలో బార్లీ పంట విస్తారంగా పండేది. అయితే బార్లీ పంట సాగు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు లభించేది కాదు. దీంతో భారత సైనికుల దగ్గర బరువులు మోసే పోర్టర్ గా మారాడు. ఉత్తర భారత దేశంలో బార్లీ సూప్ లకు ఉండే డిమాండ్ చూసాడు. ఈ నేపథ్యంలో లద్దాక్ ప్రాంతంలో పండే బార్లీ ని.. ఎండు జున్నులకు వివిధ మూలికలను చేర్చి.. సూప్ మిక్స్ లను తయారుచేసి విక్రయించాడు. వాటికి మంచి ఆదరణ దక్కడంతో సియాచిన్ నేచరల్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశాడు. స్టార్ టాప్ కంపెనీగా ప్రారంభమైన దాని ప్రస్థానం.. ప్రతి బార్లీ రైతు కుటుంబంలో వెలుగు నింపుతోంది. సాగు గిట్టుబాటు అవుతోంది.

## 'సర్దార్ 2' నుంచి హీరో కార్తి పవర్ ఫుల్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

**పెన్ పవర్:** హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్ గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.ఈ రోజు హీరో కార్తి బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కార్తి మ్యాసీవ్ మిషన్ గన్ పట్టుకొని రగ్గడ్ లుక్ లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. సినిమాలో కార్తి క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా ఉండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. %ూ్రా% పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్

# మహానాడులో టీడీపీ బిగ్ స్కెచ్...



**కడప, మే 26, పెన్ పవర్:** కడపజిల్లాలో ఫ్యాన్ ముక్కలవుతోందా? వైయస్సార్ కుటుంబ హవా తగ్గుతోందా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కడప అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్సార్. రాజకీయంగా మిగతా ప్రాంతాల్లో ఎలా ఉన్నా.. కడప జిల్లా అనేసరికి వైయస్ కుటుంబ అభిమానులు ఎక్కువగా ఉండేవారు. అందుకే అక్కడ రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. తరువాత జగన్ నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షిఫ్ట్ అయింది. కానీ మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. అప్పటివరకు బలంగా కనిపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమేపి బలహీనపడడం ప్రారంభించింది. ఇప్పుడు ప్రత్యర్థులు సవాల్ విసిరుతుండడంతో కనీసం సమాధానం చెప్పేవారు కూడా కడపలో కరువవుతున్నారు.అధికారంతో సంబంధం లేకుండానే కడప జిల్లాలో వైయస్సార్ కుటుంబ హవా నడిచేది. కాంగ్రెస్ పార్టీని విభేదించి కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేశారు జగన్మోహన్ రెడ్డి. దాదాపు ఐదున్నర లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తిరుగులేని విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో జిల్లాలో క్లీన్ స్వీప్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి ప్రభంజనం సృష్టించింది. పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడింట విజయం సాధించింది. అయితే ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అక్కడ కష్టాలు ప్రారంభమయ్యాయి. అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా అన్ని నియోజకవర్గాల్లో టిడిపి కూటమి పట్టు బిగించడం ప్రారంభించింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మౌనం దాల్చుతున్నారు. మరికొందరైతే పార్టీకి గుడ్ బై చెబుతున్నారు.అధికారంలో ఉన్నన్నాళ్లు విభేదాలు కనిపించలేదు కానీ.. ఎప్పుడైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఎదురైందో.. అప్పటినుంచి అన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటపడ్డాయి. సహజంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఇక్కడ బలంగా ఉంది. కానీ ఆ పార్టీ ద్వారా పదవులు దక్కించుకున్న వారు మాత్రం గుడ్ బై చెబుతున్నారు. దీంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసేవారు కరువవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవులకు ఇటీవల రాజీనామా చేశారు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం. కేవలం పార్టీలో తలెత్తిన విభేదాలతోనే దూరమయ్యారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ చంద్ర సైతం పార్టీకి రాజీనామా చేశారు. కడపలో ఒకేసారి ఎనిమిది మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. ఉమ్మడి జిల్లాలో పది నియోజకవర్గాల్లో కూడా అదే పరిస్థితి ఉంది. ఈనెల 27 నుంచి కడపలో మహానాడు జరగనుంది. ఈ వేదికపై కడప ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ టిడిపిలో చేరే పరిస్థితి కనిపిస్తోంది. దాదాపు అన్నిచోట్ల నేతలతో రాయబారాలు నడుస్తున్నాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ పడటం ఖాయం. అయితే మహానాడు దృష్ట్యా చాలామంది పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనతో ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సమాచారం ఉంది. కానీ ఎటువంటి చర్యలకు దిగకపోవడం విశేషం.

# టీ03 డీ03 తో విజయసాయిరెడ్డి...

## వైరల్ గా మారిన వీడియో



**విజయవాడ, మే 26 పెన్ పవర్:** రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది.లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డికి టీడీపీనేతలతో సంబంధం ఉన్న వీడియోను వైసీపీ నేతలు బయటపెట్టారు. ఇటీవల వైఎస్ జగన్ కూడా విజయసాయిరెడ్డి చంద్రబాబుతో విజయసాయిరెడ్డి లాలూచీ పడ్డారని ఆరోపించిన నేపథ్యంలో ఈ వీడియో ప్రాధాన్యత సంతరించకుంది. విజయసాయిరెడ్డికి టీడీపీ నేతలు టచ్ లో ఉన్నారని తెలియజేసేందుకు ఈ వీడియోను వైసీపీ నేతలు విడుదల చేసినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కై విజయసాయిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారన్న దానికి కూడా ఈ వీడియో ఒక ఉదాహరణ అని వైసీపీ నేతలు చెబుతున్నారు. విజయసాయిరెడ్డిని లోబర్చుకున్న టీడీపీ నేతలు ఆయనను కలసి జగన్ పై కావాలని మద్యం స్కాం కు సంబధించి ఆరోపణలు చేశారని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ చేసిన పోలీసులు ఈ కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డితో పాటు అవినాష్ రెడ్డి తో పాటు జగన్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇందులో మిధున్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. అసలు ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి పేరును బయటపెట్టింది విజయసాయిరెడ్డి. ఆయన ఆ పేరు బయటపెట్టిన తర్వాత మాత్రమే కేసులో మరింత వేగం పెరిగింది. రాజ్ కేసిరెడ్డితో పాటుగా తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. . అయితే విజయసాయిరెడ్డిని కూడా సిట్ అధికారులు విచారణకు పిలిచిన సమయంలో తెలుగుదేశం పార్టీ కి చెందిన కీలక నేత, చంద్రబాబు నాయుడుకు అత్యంత ఆప్తుడు అయిన తొండెపు దశరథ జనార్ధన్ విజయసాయిరెడ్డితో సమావేశమవ్వడం ఈ వీడియోలో కనిపిస్తుంది. వైర్ పత్రిక కథనం కూడా ఈ విషయాన్ని ప్రచురించింది. దీంతో మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి టీడీపీ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టింగ్ లు పెడుతున్నారు. కావాలని జగన్ తో పాటు ఆయన కోటరీగా చెప్పుకునే వారిని ఇబ్బంది పెట్టేందుకు విజయసాయిరెడ్డి టీడీపీ చేతిలో పావుగా మారారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సిట్ విచారణకు హాజరయ్యే ఒకరోజు ముందు టీడీపీ నేత తొండెపు దశరథ జనార్థన్ తో విజయసాయిరెడ్డి మాట్లాడటం, తర్వాత ఆయన బయటకు వచ్చి రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు చెప్పడంతో పాటు కోటరీ గురించి కూడా ప్రస్తావించడం వంటి అంశాలను కలగలిపి ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయటకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి.లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హారజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచారణకు హాజరైనట్టు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి నుంచి జగన్ మీడియా సమావేశంలో విమర్శలు చేసిన తర్వాత ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో పాటు త్వరలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరి పదవులు పొందుతారన్న ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతుంది. మొత్తం మీద జగన్ చేసిన ఆరోపణలకు అద్దం పడుతూ సాయిరెడ్డితో తొండెపు దశార్ధన్ కలిసిన వీడియో బయటకు రావడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతుంది.

విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# పల్నాడులో ప్రతీకారాలు..

**గుంటూరు, మే26 పెన్ పవర్:** పల్నాడు జిల్లా.. సున్నితమైన ప్రాంతం. అందులోనూ మాచర్ల నియోజకవర్గం అత్యంత సున్నితమైనది. ఇక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. ఫ్యాక్షన్ గొడవలు నిత్యం జరుగుతాయి. తాజాగా ఆధిపత్య పోరు కారణంగా.. ఇద్దరు టీడీపీ నాయకులను దారుణంగా చంపేశారు. పల్నాడు ప్రాంతం మరోసారి ఉలిక్కిపడింది. వెల్దుర్తి మండలంలో ఆధిపత్య పోరు ఇద్దర్ని బలి తీసుకుంది. బోదిలవీడులో జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే అన్నదమ్ములిద్దరిని కారుతో ఢీకొట్టి హతమార్చారు. అత్యంత సమస్యాత్మక గ్రామం గుండ్లపాడుపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే హత్యలు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు హత్యలు ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగినట్టు తెలుస్తోంది.గుండ్లపాడు గ్రామానికి చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు.. తెలంగాణలోని నక్కలగూడెంకు ఓ శుభకార్యానికి వెళ్లారు. మొత్తం నాలుగు ద్విచక్ర వాహనాలపై 8 మంది వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని అందరూ గుండ్లపాడుకు బయలుదేరారు. అయితే.. మాచర్ల నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో రెండు బైక్‌లు కొంత ముందుగా వెళ్లాయి. ఆ తర్వాత జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బయలుదేరారు. వీరి వెనకాల జవిశెట్టి వెంకటేశ్వర్లు అల్లుడు, మరొకరు వస్తున్నారు.వీరందరికంటే ముందు గుండ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ.. వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు హంతకులకు తెలియజేశారు. ఈ సమాచారం ఆధారంగా.. తొలుత రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లిన తర్వాత.. మూడో బైక్‌పై వస్తున్న అన్నదమ్ములిద్దరిని కారుతో గుద్ది చంపేశారు. కోటేశ్వరరావు కొనఊపిరితో ఉన్నాడని గుర్తించి.. రాయితోమోది చంపేశారు. వెనుకగా వస్తున్న వారిని చూసి హంతకులు పరారయ్యారు. హంతకులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి కూడా తన వాహనాన్ని అక్కడే పడేసి పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.గుండ్లపాడు.. సున్నితమైన గ్రామం. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీసులు అనేక చర్యలు చేపట్టారు. స్వయంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పల్లె నిద్ర చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలని హితబోధ చేశారు. అయినా ఫలితం లేదు. వర్గపోరు ఆగలేదు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య జరిగిన నాటి నుంచి గ్రామంలో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. అయినా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఈ గ్రామంలో ఏప్రిల్‌లో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. అప్పటినుంచీ శాంతిభద్రతలు అదుపులో లేవనే టాక్ వినిపిస్తోంది. వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలీసులు ముందే ఈ విషయాన్ని గ్రహిస్తే.. ప్రాణాలు పోయేవి కావని అంటున్నారు. ఈ హత్యలపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీలోనే ఉంటూ కొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వారిని దూరం పెట్టానని, వీరికి పిన్నెల్లి సోదరులు వత్తాసు పలకడంతో జంట హత్యలు చేసినట్లుగా ఆయన ఆరోపించారు.

# ఐపీఎల్ ధరను చూసి ఎవరూ ఎక్కువ కష్టపడరు: వెంకటేశ్ అయ్యర్‌కు రహానే సపోర్ట్

- వెంకటేశ్ అయ్యర్ ఆటతీరుపై కోల్‌కతా కెప్టెన్ రహానే స్పందన
- ధర ఎక్కువైనా, తక్కువైనా ఆటగాడి ప్రవర్తనలో మార్పుండదని వెల్లడి
- రూ.20 కోట్లు ఇచ్చినా రెట్టింపు కష్టపడరన్న రహానే
- వచ్చే సీజన్‌లో బలంగా పుంజుకుంటామని రహానే ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఒక ఆటగాడికి లభించే ధర, మైదానంలో ఆ ఆటగాడు కనబరిచే ప్రదర్శనపై ఎలాంటి ప్రభావం చూపదని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు కెప్టెన్ అజింక్య రహానె అభిప్రాయపడ్డాడు. ఈ సీజన్‌లో తమ జట్టు వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో రహానె ఈ వ్యాఖ్యలు చేశాడు. అయ్యర్‌కు మద్దతుగా నిలిచాడు.

గత ఏడాది ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు, ఈ ప్రస్తుత సీజన్‌లో మాత్రం ఆశించిన స్థాయి ప్రదర్శన చేయలేకపోయింది. ముఖ్యంగా, మెగా వేలంలో రూ.23.75 కోట్లు భారీ మొత్తానికి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్, ఈ సీజన్‌లో కేవలం 142 పరుగులు మాత్రమే చేసి, 20.28 సగటుతో నిరాశపరిచాడు. దీనిపై రహానె మాట్లాడుతూ, "ఒక ఆటగాడికి రూ.20 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం ఇచ్చారని ఎవరూ రెట్టింపు కష్టపడరు. అలాగే, రూ.కోటి, రూ.2 కోట్లు లేదా రూ.3 కోట్లు మాత్రమే తీసుకుంటున్నామని ఏ ఆటగాడూ మ్యాచ్‌ను తేలికగా తీసుకోరు. మైదానంలోకి దిగిన తర్వాత ఆటగాళ్లందరి ప్రవర్తన ఒకేలా ఉంటుంది, అదే ముఖ్యం" అని స్పష్టం చేశాడు. వెంకటేశ్ అయ్యర్ గురించి ప్రస్తావిస్తూ, "ఒక ఆటగాడిగా మన నియంత్రణలో ఉన్న అంశాలపైనే దృష్టి సారిస్తాం. వెంకటేశ్ అయ్యర్ కూడా అదే విధంగా దృష్టి సారించాడు. అతని ప్రవర్తన చాలా బాగుంది. ప్రదర్శనలో ఒడిదొడుకులు అనేవి ఏ ఆటగాడికైనా సహజమే. దీనికి ఆటగాడి ధర కారణం కాదు. ధర గురించి అతను ఆలోచిస్తాడని నేను అనుకోవడం లేదు" అని రహానె తెలిపాడు. ఈ సీజన్‌లో కోల్‌కతా జట్టు వైఫల్యాలపై కూడా రహానె స్పందించాడు. గతేడాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రింకూ సింగ్, రస్సెల్, రమణ్ దీప్ సింగ్ వంటి ఆటగాళ్లు కూడా ఈసారి ఆశించిన మేర రాణించలేకపోయారు. దీనిపై రహానె మాట్లాడుతూ, "ఒక ఛాంపియన్‌షిప్‌ను గెలవడం, ఆ తర్వాత దానిని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయం కాదు. జట్టుగా మేం మా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నించాం. కానీ కొన్నిసార్లు వైఫల్యాలు తప్పలేదు. వచ్చే సీజన్‌కు మరింత బలంగా తిరిగి వస్తాం" అని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# 24 గంటల్లో ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్‌కు: టాస్‌కు 10 నిమిషాల ముందు లాహోర్‌కు రజా





**హైదరాబాద్ పెన్ పవర్:** జింబాబ్వే స్టార్ క్రికెటర్ సికందర్ రజా డెడికేషన్ కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ వరల్డ్ క్లాస్ ఆల్ రౌండర్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు ఒక యుద్ధమే చేశాడు. ఒక్క రోజులోనే ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్ కు వచ్చి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలో కేవలం టాస్ కు 10 నిమిషాల ముందు అతను పాకిస్థాన్ లో అడుగుపెట్టడం విశేషం. అంతేకాదు వచ్చినందుకు పూర్తి న్యాయం చేశాడు. తమ జట్టు లాహోర్ ఖలందర్స్ కు విజయాన్ని అందించాడు. క్వెట్టా గ్లాడియేటర్స్ తో జరిగిన ఉత్కంఠ ఫైనల్లో చివర్లో 7 బంతుల్లోనే 22 పరుగులు చేసి టైటిల్ అందించాడు. నాలుగు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్, జింబాబ్వే జట్ల మధ్య టెస్ట్ సిరీస్ శనివారం (మే 24) ముగిసింది. ఆదివారం (మే 25) క్వెట్టా గ్లాడియేటర్స్,లాహోర్ ఖలందర్స్ జట్ల మధ్య పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. లాహోర్ ఖలందర్స్ తరపున ఆడుతున్న సికిందర్ రాజా పాక్ లీగ్ ఫైనల్ కోసం ఆ రోజే ఇంగ్లాండ్ నుంచి బయలుదేరాడు. ఈ క్రమంలో బర్మింగ్‌హామ్‌లో డిన్నర్.. దుబాయ్‌లో బ్రేక్ ఫాస్ట్.. అబుదాబిలో లంచ్ చేసి ఎట్టకేలకు మ్యాచ్ సమయానికి పాకిస్థాన్ చేరుకున్నాడు.

కేవలం 24 గంటల్లో రాజా ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్ కు చేరుకోవడం ఆశ్చర్యకరంగా మారింది. ఒకవేళ రాజా సమయానికి చేరుకోపోతే అతని స్థానంలో లాహోర్ ఖలందర్స్ షకీబ్ అల్ హసన్‌ను ఆడించి ఉండేది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్లో క్వెట్టా గ్లాడియేటర్స్ పై లాహోర్ ఖలందర్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 90 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లాహోర్ 19.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసి గెలిచింది.

# ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్.. లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు నెల రోజుల సమయం కూడా లేదు. మరో 25 రోజుల్లో ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. 2025–2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సిరీస్ కు ఇప్పటికే భారత టెస్ట్ జట్టును బీసీసీఐ శనివారం (మే 24) ప్రకటించింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును అనౌన్స్ చేసింది. మరోవైపు ఇంగ్లాండ్ ఇటీవలే జింబాబ్వే జట్టుతో ఏకైక టెస్ట్ ముగించుకుంది. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతూ బిజీగా ఉన్న భారత క్రికెటర్లు.. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే ఇంగ్లాండ్ కు బయలుదేరనున్నారు.

ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఇక లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ప్రస్తుతం ఐపీఎల్ హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

**1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్**
**2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్**
**3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్**
**4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్**
**5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్)**

# 60 ఏజ్‌లో ఈ సాహసాలేంటి భాయ్?





సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది

60 ప్లస్‌లోను భారతీయ హీరోలు చేస్తున్న సాహసాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. టాలీవుడ్ లో నలుగురు అగ్ర హీరోలు, బాలీవుడ్ లో అరడజను స్టార్ హీరోలు కూడా ఇప్పటికే 60 ఏజ్ కు చేరుకున్నారు. అయినా ఇప్పటికీ ఇండస్ట్రీలో హవా సాగించేందుకు వారు చేయని ప్రయత్నాలు లేవు. అమితాబ్, రజనీకాంత్ లాంటి వెటరన్లు ఏజ్ లెస్ స్టార్లుగా ఏల్తుంటే, ఆ ఇద్దరినీ అనుసరించేందుకు ఇతర స్టార్లు ప్రయత్నిస్తున్నారు. అదంతా సరే కానీ 60 ఏజ్ లో కూడా ఖాన్‌ల త్రయం బాలీవుడ్ ని ఇంకా తమ కబంధ హస్తాల్లో బంధించాలని అనుకోవడం సరైనదేనా? ఇది ఇంకా ఎంత కాలం కొనసాగుతుంది? ఆ ముగ్గురు ఖాన్ లలో ఇప్పటికే ఫిట్ నెస్ పై శ్రద్ధ తగ్గింది. ఇటవలి వరుస విజయాల నేపథ్యంలో షారూఖ్ కొంతవరకూ ఫిట్ గా ఉండేందుకు జిమ్ముల్లో శ్రమిస్తున్నాడు కానీ, వరుస వైఫల్యాలతో ఉన్న సల్మాన్ ఖాన్, ఫ్యామిలీ ట్రామాలో ఉన్న అమీర్ ఖాన్ ఇప్పటికే తమ శరీరాకృతిపై పట్టు వదిలేసారు. వీళ్లు జిమ్ చేస్తున్నట్టు కనిపించడం లేదు. ఇక సల్మాన్ భాయ్ ఇటీవల పెద్ద బాన పొట్టతో కనిపించి నిజంగా అభిమానులకు షాకిచ్చాడు. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హత్యా బెదిరింపుల తర్వాత సల్మాన్ పూర్తిగా మారిపోయాడు. అతడి మారిన రూపం ఇప్పుడు భయపెడుతోంది. ఇలాంటి సమయంలో అతడు ఒక యుద్ధ వీరుడిగా, సైనికుడిగా నటిస్తుండడం చర్చగా మారింది. మురుగదాస్ తో సికందర్ దారుణ వైఫల్యం తర్వాత విజయమే పరమావధిగా అతడు ఇప్పుడు ఒక దేశభక్తి కథను ఎంచుకున్నాడు. ఈ చిత్రం 2020 లో జరిగిన గాల్వన్ వ్యాలీ సంఘర్షణ , కల్నల్ బికుమల్లా సంతోష్ బాబు బలిదానం ఆధారంగా రూపొందుతోంది. అపూర్వ లఖియా దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే . ఈ చిత్రం నిజ జీవిత హీరో, దేశభక్తుడి కథ ఆధారంగా రూపొందుతుండడంతో సల్మాన్ చాలా శ్రమించాల్సి ఉంటుంది. పైగా ఆక్సిజన్ అందని లేహ్ (హిమచల్ ప్రదేశ్) వంటి చోట్ల షూటింగుకు వెళ్లాలంటే అతడిలో ఇంకా ప్రిపరేషన్ చాలా అవసరం.

వాస్తవ ఘటన ఆధారంగా తెరకెక్కే చిత్రమిది. గాల్వాన్ లోయలో సైనికుల పోరాటం చాలా భిన్నమైనది. కొందరు చైనీ సైనికులపై భారత సైనికులు విరుచుకుపడి మల్లయుద్ధం చేసారు. మారణాయుధాలతో కాకుండా పిక్కబలం చూపించి ప్రత్యర్థులను మట్టి కరిపించిన వీరుల కథ. ఘటనా స్థలిలో రాళ్లు రప్పలు, కర్రలతో బాదుకుని మరీ పోరాడారు. నిజానికి ఇది రెగ్యులర్ వార్ డ్రామాతో పోలిస్తే భిన్నమైనది. ఇది విరోచితంగా పోరాడే %-%సుల్తాన్%-%(సల్మాన్ నటించినదే) కథలాంటిది. ఇందులో సల్మాన్ భాయ్ రాణించేందుకు ఆస్కారం ఉంది. కానీ ఎత్తయిన పర్వతాల్లో ఆక్సిజన్ అందని చోట నిలబడి మల్ల యుద్ధం చేయాలంటే సల్మాన్ భాయ్ చాలా వరకూ ఆక్సిజన్ శిక్షణ తీసుకోవాలి. అలాగే తన బరువు తగ్గి పూర్తిగా ఫిట్ గా మారేందుకు చాలా శ్రమించాల్సి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. మరి భాయ్ అలాంటి శ్రమకు సిద్ధంగా ఉన్నాడా? 60 వయసులో ధైర్యసాహసాలు ప్రదర్శించే దేశభక్తుడి పాత్రలో సల్మాన్ నటిస్తుండడం అభిమానులను నిజంగా ఎంతగానో ఎగ్జయిట్ చేస్తోంది.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com